# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 175 పేజీలు - 8 సోమవారం 19 మే 2025


## నేటి నుంచి దుంప పంటలపై జాతీయ సదస్సు

- రెండు రోజులపాటు కార్యక్రమం
- హాజరుకానున్న ఉద్యాన శాస్త్రవేత్తలు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 18:**ఆలిండియా కో–ఆర్డినేటెడ్ రిసెర్చ్ ప్రాజెక్ట్ ఆన్ ట్యూబర్ క్రాప్స్(దుంప పంటలు)జాతీయ సదస్సుకు రాజేంద్రనగర్‌లోని ఉద్యానవన కళాశాల వేదికైంది. రాంద్రనగర్‌లోని కూరగాయల పరిశోధన కేంద్రం, తిరువనంతపురంలోని సీటీసీఆర్ఐ సంయుక్త ఆధ్వర్యంలో సోమ, మంగళవారాల్లో ఈ సదస్సు జరుగనున్నది.దేశంలోని 21 కేంద్రాల్లో పనిచేస్తున్న 50 మంది శాస్త్రవేత్తలు ఈ సదస్సులో పాల్గొననున్నారు. గత సంవత్సరంలో దుంప పంటలపై చేసిన పరిశోధనలను వివరించడంతోపాటు వచ్చే ఏడాది దుంప పంటల సాగులో చేపట్టనున్న పరిశోధనలపై చర్చించనున్నారు.

## పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం






### మీర్‌చౌక్ అగ్నిప్రమాదంలో 17కు చేరిన మృతుల సంఖ్య.. 8 మంది చిన్నారులే

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 18:** చార్మినార్ సమీపంలోని మీర్‌చౌక్ అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య 17కు పెరిగింది. ఆదివారం తెల్లవారుజామున మీర్‌చౌక్‌లోని గుల్జార్ హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగడంతో 17 మంది మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను అదుపుచేశారు. గాయపడిన వారిని మలక్‌పేట యశోద, హైదర్‌గూడ అపోలో, డీఆర్‌డీఎల్ అపోలో, ఉస్మానియా, నాంపల్లి కేర్ హాస్పి టళ్లకు తరలించారు. ఘటనా స్థలంలోనే ముగ్గురు మరణించగా, మిగిలినవారు దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందారు.**మృతులు..** అగ్ని ప్రమాదంలో మరణించినవారిని ఆరుషి జైన్ (17), షీతల్ జైన్ (37), సుమిత్ర (65), మున్ని బాయి (72), ప్రథమ్ (13), అభిషేక్ మోడీ (30), రాజేంద్ర కుమార్ (67), ఇరాజ్ (2), ఫ్రియాన్షి (6), హర్షలి గుప్తా (7), ఇదిక్కి (4), అన్య (3), పంకజ్ (36), వర్ష (35), రజని అగర్వాల్ (32), రిషభ్ (4), ప్రీతం అగర్వాల్ (1)గా గుర్తించారు.**ముఖ్యమంత్రి ఆరా..** గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, ఫైర్ విభాగం చేపడుతన్న చర్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. గాయపడిన వారిని వెంటనే హాస్పిటల్స్‌కు తరలించి మెరుగైన వైద్య సాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు అండగా ఉంటామన్నారు. బాధితులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద ఘటనపై హైదరాబాద్

వివరాలు 2లో

## గుల్జర్ హౌస్ అగ్ని ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 18:** పాతబస్తీ పరిధిలో చార్మినార్ సమీపంలోని గుల్జర్ హౌస్ అగ్నిప్రమాదంలో పలువురి మృతి కలచివేసిందని భారత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఈ ప్రమాదంపై మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఒక ట్వీట్ చేశారు.గుల్జర్ హౌస్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. భవనం మొదటి అంతస్తులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 17 మంది మృతిచెందారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి అగ్నిమాపక, డిఆర్ఎఫ్, జిహెచ్ఎంసి, పోలీసు సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. భవనంలో ఉన్న మరికొందరిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. గుల్జార్ హౌస్ పరిసరాల్లో దట్టంగా పొగ కమ్ముకోవడంతో శ్వాస తీసుకునేందుకు స్థానికులు ఇబ్బందులు పడ్డారు.





## భారత్‌లో పలు ఉగ్రదాడుల వ్యూహకర్త హతం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ:మే 18:** భారత్‌లో అనేక ఉగ్రవాద దాడులకు కారణమైన లష్కరే తాయిదా సంస్థకు చెందిన ఓ ఉగ్రవాది రజావుల్లా నిజామనీ అలియాస్ సైఫుల్లా హతమయ్యాడు. పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో గుర్తు తెలియని సాయుధ దళాల చేతిలో అతను మృతి చెందినట్లు

వివరాలు 2లో

## ఇస్రో కీలక శాటిలైట్ పరీక్ష విఫలం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ:మే 18:**భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రతిష్టాత్మక పిఎస్ఎల్‌వి ప్రయోగం ఆదివారం విఫలం అయింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి అత్యంత విశ్వసనీయ పిఎస్ఎల్‌వి వాహకనౌక నుంచి భూ పర్యవేక్షక ఉపగ్రహ పరీక్ష జరిపి, ఈ శాటిలైట్‌ను నిర్ణీత కక్షలోకి పంపించాలని నిర్ణయించారు. అయితే ప్రయోగం తరువాత కొద్ది నిమిషాలకే పిఎస్ఎల్‌వి సాంకేతిక లోపాలతో కదలకుండా మొరాయించింది. దీనితో ఈ ప్రయోగం విఫలం అయినట్లు ఇస్రో గుర్తించింది. ఈ స్పేస్‌పోర్టు నుంచి ఇస్రోకు

వివరాలు 2లో



## పాతబస్తీలో ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 18:**పాతబస్తీలోని చార్మినార్ సమీపంలోగల గుల్జార్ హౌస్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఏకంగా 17 మంది మృత్యువాత పడడం విచారకరమని పేర్కొన్నారు.

వివరాలు 2లో

## గుల్జార్‌హౌస్ ఘటన.. మృతలకు నష్టపరిహారం ప్రకటన



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 18:** పాతబస్తీలోని గుల్జార్‌హౌస్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగి 17 మంది మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించింది. మృతులు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇవ్వనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. సిఎం ఆదేశాలతో ఆయన మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్‌లతో ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటనపై అధికారులతో చర్చిస్తూ.. సిఎం రేవంత్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూటే అని ప్రాధమికంగా అధికారులు చెబుతున్నారని అన్నారు. ఉదయం 6.16 గంటలకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం తెలియగానే.. 6.17కి మొగల్‌పుర ఫైరింజన్ సిబ్బంది బయల్దేరి 6.20 గంటలకు ఘటనస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు. మొత్తం 11 మంది ఫైర్ ఇంజన్లతో పాటు ఒక రోబో కూడా సహాయక చర్యల్లో ఉపయోగించామన్నారు. మొత్తం 70 మంది ఫైర్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. కాబట్టి ప్రమాద తీవ్రతను అరికట్టామని పేర్కొన్నారు. ఈ ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని.. మృతల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



## మందుబాబులకు షాక్.. పెరిగిన లిక్కర్ ధరలు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 18:** తెలంగాణలో మందుబాబులకు మరో పెద్ద షాక్ తగిలింది. ఇటీవల బీర్ల ధరలను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా లిక్కర్ ధరలను పెంచింది. క్వార్టర్‌పై రూ.10, ఆఫ్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.40 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన ధరలు రేపటి (సోమవారం) నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది.కాగా, చీప్ లిక్కర్, బ్రీజర్ ధరల్లో ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది.

## శ్రీలంకలోకి నైరుతి ప్రవేశం



## ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలి: కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 18:** ప్రమాదం చిన్నదే అయినప్పటికీ ప్రాణనష్టం ఎక్కువగా ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పాతబస్తీ మైలార్ దేవులపల్లిలో అగ్ని ప్రమాదం ఉదయం 6 గంటల సమయంలో జరిగిందని చెప్పారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదమని, ప్రాథమిక సమాచారం అందిందని తెలిపారు. సహాయ చర్యల్లో ఫైర్ సిబ్బంది ఆలస్యం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సహాయ చర్యలు వెంటనే ప్రారంభించి ఉంటే బాగుండేదని కిషన్ రెడ్డి అన్నారు. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫైర్ సిబ్బందికి పరికరాలు ప్రభుత్వం అందించాలని, అగ్ని మాపక సిబ్బందికి ప్రభుత్వం సరైన శిక్షణ ఇవ్వాలని కోరారు. అగ్నిమాపకశాఖ.. సాంకేతికతను మెరుగుపరుచుకోవాలని, బాధితులకు కేంద్రం తరపున అండగా ఉంటామని భరోసా ఇస్తామని చెప్పారు. బాధితులకు ఆర్థిక సాయం అందేలా ప్రధానితో మాట్లాడతానని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అగ్ని ప్రమాదంలో 16 మంది చనిపోయారు. మృతులు ఇరాజ్ (2), హర్షాలీ గుప్తా (7), రాజేంద్రకుమార్( 67), సుమిత్ర( 65), మున్నీ భాయ్ (72), అభిషేక్ మోదీ( 30), ఆరుషి జైన్ (17), శీతల్ జైన్ (37), ఇదిక్కి మోదీ, అన్య మోదీ, పంకజ్ మోదీ, వర్ష మోదీ, రజని అగర్వాల్, రిషభ్, ప్రతం అగర్వాల్, ఫ్యాన్సీ అగర్వాల్ గా గుర్తించారు.

## భారత్‌లో పలు ఉగ్రదాడుల వ్యూహకర్త హతం

(మొదటి పేజీ తరువాయి)

అధికార వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ ప్రభుత్వ భద్రత కలిగిన సైఫుల్లా.. మట్లీలోని తన నివాసం నుంచి బయటకు వచ్చి.. ఓ చౌరస్తా వరకూ వెళ్లాడు. అక్కడ సాయుధదళాలు అతన్ని హతమార్చాయి. 2006లో నాగ్‌పూర్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆరెస్సెస్) ప్రధాన కార్యాలయం పై జరిగిన దాడిలో సైఫుల్లా ప్రధాన సూత్రధారి. అంతేకాక.. 2001లో రాంపుర్‌లో సిఆర్‌పిఎఫ్ క్యాంప్‌పై, 2005లో బెంగళూరులోని ఐఐఎస్‌సిపై జరిగిన దాడులలోనూ ఇతని ప్రమేయం ఉంది.

## పాతబస్తీలో ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

ఆ మరణాలపట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు.ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం ప్రకటించి అండగా నిలవాలని ప్రభుత్వానికి సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నిత్యం అప్రమత్తంగా ఉంటూ తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాను: డిజి నాగి రెడ్డి




**తొలి అక్షరం/హైదరాబాద్,మే 18:**ప్రమాద స్థలం నుంచి కాల్ వచ్చిన వెంటనే ఫైర్ సిబ్బంది స్పందించారని ఫైర్ డిజి నాగిరెడ్డి తెలిపారు. సమయానికి ఫైర్ సిబ్బంది రాలేదనడం అవాస్తవం అని అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలను ఫైర్ డిజి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమ దగ్గర అత్యాధునిక పరికరాలు లేదనడం సరికాదని నాగిరెడ్డి విమర్శించారు. ఉదయం 6:16కు కాల్ వచ్చిందని, వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారని డిజి తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ లో మంటలు పై అంతస్తుకు వ్యాపించాయని, మంటల్లో చిక్కుకున్న 17 మందిని రక్షించాం అని తెలియజేశారు. అడ్వాన్స్ డ్ ఫైర్ రోబోట్ ఆపరేషన్ లో ఉపయోగించామని, మంటలను 2 గంటల్లో అదుపు చేశామని ఫైర్ డిపార్ట్ మెంట్ స్పష్టం చేసింది. కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని నాగిరెడ్డి పేర్కొన్నారు.

## జూన్ 1 నుంచి థియేటర్లు బంద్.. ఎగ్జిబిటర్ల ఏకగ్రీవ నిర్ణయం

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 18:**ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సినిమా ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ లో తాజాగా సినిమా ఎగ్జిబిటర్లు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఏకంగా 65 మంది ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. వారు ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు.ఈ సమావేశంలో జూన్ 1 నుండి థియేటర్లను నిరవధికంగా మూసివేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. సినీ పరిశ్రమలో ఇకపై అద్దె ప్రాతిపదికన సినిమాలను ప్రదర్శించలేమని వారు తేల్చి చెప్పారు. అద్దె ప్రాతిపదికన సినిమాల ప్రదర్శన ద్వారా తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని థియేటర్ల ఓనర్లు తెలిపారు. సినిమా వసూళ్లలో వాటా పద్ధతిని అమలు చేస్తేనే థియేటర్లను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.నిర్మాతలు తమ నిర్ణయాన్ని గౌరవించి తమకు సహకరించకపోతే జూన్ 1 నుండి రెండు తెలుగు రాష్ట్రాల్లో సినిమా థియేటర్లను మూసివేయాలని వారు నిర్ణయించారు.



## పాతబస్తీలో భారీ అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆరా తీశారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని సూచించారు.**ఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం..** దీంతో అగ్నిప్రమాద ఘటనా స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రమాద కారణాలపై అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, సౌత్‌జోన్ డీసీపీ స్నేహా మిశ్రా నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉదయం 6.16 గంటల సమయంలో ఫైర్ సిబ్బందికి సమాచారం అందిందని చెప్పారు. వెంటనే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారని మంటలను ఆర్పేశారు. అగ్నిప్రమాదంలో 17 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారని వెల్లడించారు. వారిలో ఎక్కువ మంది మరణించారని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామన్నారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని సీఎం ఆదేశారని తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తామన్నారు. అగ్ని ప్రమాదంలో కుట్ర కోణం లేదని, ప్రమాద వశాత్తు జరిగిందని చెప్పారు. ఏ అధికారి నిర్లక్ష్యం చేయకుండా ప్రమాద తీవ్రతను తగ్గించారు. చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. చనిపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం సంతాపం తెలుపుతున్నది. ఘటనలో 17 మంది ఉన్నారని, ఎంతమంది చనిపోయారనేది అధికారికంగా తెలియాల్సి ఉందని చెప్పారు.

## ఇస్రో కీలక శాటిలైట్ పరీక్ష విఫలం

(మొదటి పేజీ తరువాయి)

ఇది 101వ మిషన్. పిఎస్ఎల్‌వి సి 61 వాహక నౌక నిర్ణీత కాలం ప్రకారం తెల్లవారుజామున 5ః59 నిమిషాలకు తన లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉంది. అయితే మిషన్‌లో సరిగ్గా 12వ నమిషంలో రాకెట్‌లో లోపం తలెత్తినట్లు నిర్ధారణ అయింది. ఆదివారం విఫలమైన యాత్ర గురించి ఇస్రో ఛైర్మన్ వి నారాయణన్ మీడియాకు ఆ తరువాత తెలిపారు. ఇది తమ సంస్థకు 101వ మిషన్. శ్రీహరికోట నుంచి దీనిని తలపెట్టాం.పిఎస్ఎల్‌వి నాలుగంచెల వాహక నౌక , ప్రయోగపు రెండో దశ వరకూ అంతా సవ్యంగా సాగింది. అయితే మూడో స్టేజ్ కూడా బాగానే ఆరంభం అయింది. అయితే తరువాతి క్రమంలో లోపాలతో పిఎస్ఎల్‌వి మొండికేసిందని, నిర్ణీత లక్షం నెరవేరలేదని ఆయన వైఫల్యాన్ని అంగీకరించారు. మోటారు సంబంధిత సంచాలక వ్యవస్థలో తలెత్తిన ఛాంబర్ ప్రెషర్ లో లోపం పిఎస్ఎల్‌వి వైఫల్యానికి దారితీసిందని ఆయన వివరించారు. ఇప్పుడు తమ సాంకేతిక బృందం రంగంలోకి దిగింది. ఎందుకు ఈ యాంత్రిక లోపం తలెత్తిందనేది ఆరా తీస్తోందని , త్వరలోనే అని విషయాలు తెలియచేయడం జరుగుతుందని వివరించారు. విఫల ప్రయోగానంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.**నమ్మిన బంటు ..ఇట్లా చేసిందెట్లా?...** ఇస్రో పలు ప్రయోగాలకు పిఎస్–ఎల్‌వి వాహకనౌక నమ్మినబంటుగా మారింది. అతి కొద్ది వైఫల్యాలు ఉన్నాయి. ఇప్పుడు తలెత్తింది మూడవ వైఫల్యం అని వెల్లడైంది. గతంలో ప్రతిష్టాత్మక చంద్రయాన్ 1, తరువాతి అంగారక గ్రహ యాత్ర కూడా పిఎస్ఎల్‌వి ద్వారా విజయవంతం అయింది. అయితే 1993లో పిఎస్ఎల్‌వి ఆరంభ యాత్ర విఫలంగానే రికార్డుల్లో చేరింది. తరువాత 2017లో దీని ద్వారా ఓ నౌకాయాన శాటిలైట్ కక్షలోకి వెళ్లలేకపోయింది. ఈ రెండు వైఫల్యాల తరువాతి వైఫల్యం ఇప్పటి దశలో చోటుచేసుకుంది. పిఎస్ఎల్‌వి ద్వారా ఇప్పటివరకూ మొత్తం 63 ప్రయోగాలు నిర్వహించారు. విదేశాలకు చెందిన కీలక నానో శాటిలైట్లను కూడా పిఎస్ఎల్‌వి సి 61 ద్వారా ప్రయోగాలు జరిగాయి. ఇప్పటి కీలక ప్రయోగం వైఫల్యం వల్ల భూ పర్యవేక్షక ఉపగ్రహానికి ఏదైనా ఇబ్బంది ఏర్పడిందా లేదా అనే విషయం స్పష్టం కాలేదు.**ప్రయోగం తరువాత లోపం తలెత్తితే సముద్రంలో కూలేది...**ఇస్రో తలపెట్టిన ఈ ప్రయోగంలో సకాలంలో వైఫల్యం ఏర్పడింది. ప్రయోగం తరువాత సాంకేతిక యాంత్రిక లోపం తలెత్తి ఉంటే మరింత ఘోరంగా ఉండేది. పిఎస్ఎల్‌వి , ఎర్త్ శాటిలైట్‌తో పాటు సముద్రంలో కూలి ఉండేదని ఇస్రో రిటైర్డ్ అధికారి ఒక్కరు తెలిపారు. పిఎస్ఎల్‌వి రాకెటు దాదాపు 450 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లిన తరువాత లోపాలు సంతరించుకుని ఉంటే అది ఇస్రో చరిత్రలో అత్యంత ఘోర వైఫల్యం అయి ఉండేది. ఇప్పుడు జరిగింది గుడ్డిలో మెల్ల తరహా అని ఈ నిపుణులు అభిప్రాయపడ్డారు.ఇటువంటి సాంకేతిక వైఫల్యాలు అప్పుడప్పుడు ఎదురవుతాయి. అయితే వీటిని గుణపాఠంగా భావించి ఇకపై లోపాలు తలెత్తకుండా చూసుకోవల్సి ఉందని ఇస్రో మాజీ ఛైర్మన్ ఎస్ సోమనాథ్ తెలిపారు. ఈ రాకెట్‌కు సంబంధించిన థర్డ్‌స్టేజ్ మోటారు రూపకల్పన దశలో చాలా క్లిష్టమైన ఇబ్బందులు ఎదుర్కోవల్సి వచ్చింది. అయితే వీటిని అధిగమించామనితెలిపారు. ఇస్రోకు చెందిన అత్యంత నైపుణ్యపు సాంకేతిక బృందం పూర్తి సమన్వయంతో వ్యవహరించి , లోపాలకు కారణాలు తెలుసుకుని , ఇకపై జరగకుండా చేస్తారనే నమ్మకం ఉందని వివరించారు.

## బీర్లను, బార్లను నమ్ముకొని పాలన కొనసాగిస్తారా..?:హరీష్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 18:**పాలన గాలికి వదిలి, సంక్షేమ పథకాలను అటకెక్కించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువగా ఎక్సర్ సైజ్ చేస్తున్న డిపార్ట్‌మెంట్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఒక్కటే అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మద్యంపై రాద్ధాంతం చేసిన వాళ్లే, మద్యం ధరలు పెంచి వేల కోట్ల రాబడిని సమకూర్చుకోవాలనుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచి, పేద మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నదని అన్నారు. ఒకవైపు మద్యం ధరలు పెంచడం, మరోవైపు విక్రయాలను రెండింతలు చేయాలని అధికారులను ఆదేశించడంలోనే ప్రభుత్వం అంతర్యం స్పష్టమవుతున్నదని తెలిపారు. ఎన్నికల ముందు సుద్ద పూస మాటలు, అధికారంలోకి రాగానే అడ్డగోలుగా మద్యం ధరల పెంపు..దివాలా దివాలా అని దిక్కుమాలిన ప్రచారం చేసి రాష్ట్ర పరపతిని దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనాలోచిత నిర్ణయాలు, దుందుడుకు చర్యల వల్ల రాష్ట్ర ఆర్థిక ప్రగతి రోజు రోజుకి క్షీణిస్తుండగా, ఆ లోటును భర్తీ చేసుకునేందుకు మద్యం ధరలు పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని అన్నారు. అభయహస్తం 29వ పేజీలో..ప్రస్తుత ఎక్సయిజ్ విధానాన్ని పునః పరిశీలించి పాలసీలో అవసరమైన సవరణలు చేస్తామని, బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు




చేస్తామని అన్నారని గుర్తు చేశారు. మద్యం నియంత్రణ విషయంలో మేనిఫెస్టోలో చెప్పిన ఒక్క హామీ అయినా ఇప్పటి వరకు అమలు చేసారా..? అని ప్రశ్నించారు. ఎక్సైజ్ విధానాన్ని పరిశీలించి, సవరణలు చేయడం అంటే ధరలు అడ్డగోలుగా పెంచడమేనా..? అని ముఖ్యమంత్రిని నిలదీశారు. ఇష్టారీతిన మద్యం ధరలు పెంచి, తాగుబోతుల ద్వారా ఖజానా నిలుపుకోవాలని చూస్తారా..? అని అడిగారు. రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ చేసి, మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో తెలంగాణను నెంబర్ 1 చేస్తారా..మీరు చెబుతున్న తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బెల్ట్ షాపులు మూస్తామని హామీ ఇచ్చి, గల్లి గల్లీలో బెల్ట్ షాపు తెరిచి తాగుబోతుల తెలంగాణగా మార్చే కుట్ర కాంగ్రెస్ చేస్తున్నదని మండిపడ్డారు.ఒకవైపు ఎక్సైజ్ ద్వారా ప్రజల నుంచి డబ్బును ముక్కు పిండి వసూలు చేస్తూ, మరోవైపు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ఇచ్చేది ఎగబెడుతున్నరు ఉల్టా ప్రజల నుంచి డబ్బులు లాక్కుంటున్నారని పేర్కొన్నారు. ఇదేనా మీరు చెప్పిన మార్పు అంటే.. ఇంకెన్ని సార్లు మద్యం ధరలు పెంచు తారు.. ఇంకెన్ని కోట్లు ప్రజల నుండి దండుకుంటారు? అని ప్రశ్నించారు. ఇది చాలదన్నట్లు సర్కారు గల్లా పెట్టె ఫుల్లుగా నింపు కోవాటానికి గ్రామీణ జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 30 కిలో మీటర్లకు ఒకటి చొప్పున 100కు పైగా మైక్రో బ్రూవరీల ఏర్పాటు చేస్తున్నా రని, ఇంతకంటే దిగజారుడు, దిక్కుమాలిన పాలన ఎక్కడైనా ఉంటుందా..? అని అడిగారు. రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ చేసి, భార్యా పిల్లలను రోడ్ల మీద పడేస్తారా.. యువత బతుకులను ఆగం చేస్తారా..అని ప్రశ్నించారు. అసలు ఈ ప్రభు త్వం రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నదని హరీష్‌రావు నిలదీశారు.


## శ్రీలంకలోకి నైరుతి ప్రవేశం

- పదిరోజుల ముందుగానే రాక
- 27న కేరళకు రుతుపవనాలు
- వచ్చే మూడ్రోజులు వానలు
- నెన్నాల్‌లో 6.91 సెం.మీ గరిష్ఠ వర్షం
- కేంద్ర వాతావరణ కేంద్రం వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 18:**నైరుతి రుతుపవనాలు పది రోజుల్లో కేరళను తాకనున్నాయని కేంద్ర వాతావరణ శాఖ వెల్లడించింది. వాస్తవానికి రుతుపవనాలు ఈనెల 22న అండమాన్‌కు, 26న శ్రీలంకను తాకొచ్చని భావించ గా, పది రోజుల ముందుగానే శ్రీలంకలోకి ప్రవేశించాయని తెలిపింది. ప్రస్తుతం శ్రీలంక, అండమాన్‌లో విస్తరించాయని, 27నాటికి కేరళను తాకే అవకాశం కనిపిస్తున్నదని పేర్కొన్నది. మరోవైపు పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నదని, దీని ప్రభావంతో రాష్ట్రంలో వచ్చే మూడ్రోజులు విస్తరంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆదివారం నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ - మలాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడినట్లు తెలిపింది. మంచిర్యాల జిల్లా నెన్నాల్‌లో అత్యధికంగా 6.91 సెం.మీ, నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండలో 5.52 సెం.మీ, ఇంద్రవెల్లిలో 4.28 సెం.మీ, మంచిర్యాల జిల్లా చెన్నూరులో 4.99 సెం.మీ, రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లిలో 4.57 సెం.మీ, సిద్దిపేట జిల్లా కొండపాకలో 3.93 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నది.ఇక 15జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదుకాగా, పెద్దపల్లి జిల్లా జూలపల్లిలో అత్యధికంగా 41.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది. సోమవారం మంచిర్యాల, జగిత్యాల, రాజన్న- సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్- మలాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్‌తోపాటు పలు జిల్లాల్లో అకడకడ వానలు పడతాయని పేరొంది. మంగళవారం నుంచి శనివారం వరకు పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడతాయని అంచనా వేసినట్లు వివరించింది. ఈ క్రమం లో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసినట్లు వెల్లడించింది.

## మున్నేరు-పాలేరుకు రూ.162.54 కోట్లు.. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 18:**మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ పనులకు రూ.162.54 కోట్లతో ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. మున్నేరు నుంచి ఏటా సుమారు 10టీఎంసీల వరద వృథాగా సముద్రంలోకి వెళ్తున్నది. ఆ నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించాలని ప్రణాళికలు రూపొందించారు.తద్వారా రిజర్వాయర్‌తోపాటు సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీటితోపాటు 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించాలని నిర్ణయించారు. లింక్ కెనాల్‌కు రూ. 162. 54కోట్లతో ఇరిగేషన్‌శాఖ ప్రతిపాదనలు పంపగా ఆమోదం తెలిపింది. అనుమతుల మంజూరుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు.

# వరి ధాన్యం కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య శారద



**తొలి అక్షరం/నెక్కొండ మే 18:** వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ సత్య శారద నెక్కొండ మండల కేంద్రం లోని భాగ్యలక్ష్మి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించినారు. సెంటర్ నిర్వహకులతో మరియు రైతులతో మాట్లాడి సెంటర్ నిర్వహణ గురించి వివరాలు తెలుసుకున్నారు.సెంటర్ లో ఉన్న ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ రైతులు వినియోగించు కోవాలని తెలిపినారు. అదేవిదంగా వడగళ్ళ వర్షం, పిడుగులు పడుతూ ఉరుములు, మెరుపు లు వచినప్పుడు రైతులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని, చెట్ల కింద ఉండకూడదని రూంలోకి వెళ్లి కూర్చోవాలని, అందరు చెప్పులు వేసుకొని ఉండాలని, ధాన్యం తడవకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. పాడి క్లీనర్ తో రైతులు వడ్లు పట్టటం చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేసినారు.ఓ పి ఎం ఎస్ డేటా ఎంట్రీ వెంట వెంటనే పూర్తి చేసి రైతులకు డబ్బులు వెంటనే పడేలా చూడాలని తెలిపారు. మిల్లులలో ధాన్యం త్వరగా అన్లోడ్ అయ్యే విధంగా చూడాలని డిఎంఓని ఆదేశించారు.తహసీల్దార్ తో సమన్వయం చేసుకొని హమాలీల సంఖ్య పెంచుకొని త్వరగా ధాన్యం మిల్లులకు తరలించాలని సెంటర్ ఇంచార్జి లకు తెలిపినారు.డి ఏ ఓ అనురాధ మేడం డి ఎం ఓ, సురేఖ మేడం , డీసిఓ నీరజ మేడం , డిసిఎస్ఓ కిష్టయ్య , డి యమ్ సివిల్ సప్లయస్ సంధ్యారాణి , ఏ డి ఆర్ డి ఓ రేణుకాదేవి , తహసీల్దార్ రాజకుమార్ , ఎంపీడీవో ప్రవీణ్ , ఎం ఏ ఓ నాగరాజు , ఏపీఎం లు సుధాకర్ , శ్రీనివాస్ , సీసీ రవీందర్, ఏ ఈ ఓ వసంత , సెంటర్ ఇంచార్జి లు సమత, సరిత, సతీష్, రైతులు, హమాలీలు పాల్గొన్నారు

# వరి పంటకు ముందు సబ్సిడీ ద్వారా జీలుగులు విత్తనాలను రైతులకు పంపిణి

● మండల వ్యవసాయ అధికారి నాగరాజు




**తొలి అక్షరం/నెక్కొండ మే 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల మండల రైతులకు తెలియచ్చేయునది ఏమనగా ప్రస్తుత వానాకాలం సీజన్ కు వరికి ముందుగా సాగు చేయు జీలుగా విత్తనాలు సబ్సిడీ ద్వారా రైతులకు అందచేయుటకు అగ్రోస్ రైతు సేవా కేంద్రం నెక్కొండ నందు అందుబాటులో కలవు కిలో విత్తనానికి పూర్తి ధర రూ 14.25/- గా ఉంటుంది, 30 కిలోల బ్యాగుకి సబ్సిడీ పోను రైతు చెల్లించాల్సిన ధర రూ 2137.50 /- ఇట్టి బ్యాగు 2.5 ఎకరాలకు సరిపడును, కావాల్సిన రైతులు పట్టదార్ పాసబుక్ మరియు ఆధార్ కార్డ్ కాఫీ లను అందచేసి అగ్రోస్ రైతు సేవకేంద్రం నెక్కొండ నుండి తీసుకెళ్లవచ్చిను అని మండల వ్యవసాయ అధికారి నాగరాజు ఒక ప్రకటనలో తెలపడం జరిగింది.

# పల్లెల్లో జోరుగా గుడుంబా విక్రయాలు.. అడ్డుకట్ట పడుతుందా?

● విచ్చలవిడిగా బైకులపై గుడుంబా సప్లై?





**తొలి అక్షరం/నరసింహుల పేట మే 18:** ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో మళ్లీ గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పచ్చని సంసారంలో చిచ్చులు మొదలు అవుతున్నాయి. మండల కేంద్రంలోని జయపురం కొమ్ములవంచ రామన్నగూడెం. పడమడి గూడెం పెద్ద నాగారం ముంగిమడుగు. తో పాటు వివిధ గ్రామాలు తండాలలో గత కొన్ని రోజులుగా గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. తనిఖీలు చేయాల్సిన అబ్కారీ అధికారులు కనీసం ఆ గ్రామాలు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇక అబ్కారీ అధికారులతో కలిసి పని చేయాల్సిన పోలీస్ అధికారులు కూడా వాటి అమ్మకాల నియంత్రణ గురించి శ్రద్ధ చూపడం లేదు.**కౌన్సిలింగ్‌తో మారిన జీవనాధారం...** గతంలో గుడుంబా వ్యాపారం మండలంలోని కొన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున జరిగేది. అలాంటి సమయంలో తరచూ అబ్కారీ శాఖ అధికారులు దాడులు చేస్తూ ఎప్పటికప్పుడు గుడుంబా తయారీ దారులను హెచ్చరిస్తూ గుడుంబా విక్రయాలను తగ్గించారు. వాటి నియంత్రణ ద్వారా వారు ఉపాధి కోల్పోయే అవకాశం ఉంది అని మొర పెట్టుకోవడంతో పోలీస్ శాఖ వారి సహకారంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి ఉపాధి కోసం ప్రత్యామ్నాయ మార్గాలు చూపించడంతో గుడుంబా తయారీ తగ్గుముఖం పట్టింది. దానితో గ్రామాల్లో గుడుంబా దొరకకపోవడంతో గుడుంబా ప్రియులు చేసేది ఏమి లేక ఎవరి పనులు వారు చేసుకుంటూ సంసారాలను సాఫీగా సాగించారు. దాంతో పల్లెల్లో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణం నెలకొనడం తో అందరూ హర్షం వ్యక్తం చేశారు.**మళ్లీ మొదలైన గుడుంబా అమ్మకాలు..** కొన్ని సంవత్సరాలుగా అంత సవ్యంగా సాగుతుంది అని అనుకుంటున్న తరుణంలో మళ్లీ గ్రామాల్లో గుడుంబా వ్యాపారం చాప కింద నీరులా విస్తరిస్తుంది. అబ్కారీ అధికారులు ఇటు వైపు రాకపోవడం, పోలీస్ అధికారులు వారి మీద నిఘా తగ్గించడంతో మళ్లీ యదేచ్ఛగా గుడుంబా అమ్మకాలు సాగుతున్నాయి. కల్తీ సారా తాగి పలువురు మృతి చెందిన విషయం తెలిసి అలాంటి సంఘటనలు జరిగితే తప్ప అబ్కారీ వాళ్ళు గుడుంబా స్థావరాల మీద దాడులు చేయరా అని మహిళకు చర్చించు కుంటున్నరు.**ఫోన్ చేసినా అబ్కారీ పోలీస్ శాఖ స్పందన అంతంత మాత్రం...** కొసమెరుపు ఏంటంటే గుడంబా విక్రయాలు జరుగుతున్నాయని పోలీస్ అధికారులకు ఫోన్ లో సమాచారం అందించగా.. తనిఖీలు చేసి అమ్మకందారులను పట్టుకుని సమస్యని పరిష్కరిస్తామని చెప్పారు తప్ప ఇప్పటివరకు ఆ ప్రయత్నం ఏమి చేయడం లేదు. ఇప్పటికైనా అబ్కారీ అధికారులు, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టి గుడుంబా తయారీ నీ నియంత్రించాలి మండల ప్రజలు మహిళలు కోరుతున్నారు.

# ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి..



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 18:** ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ తో కలిసి వివాహ వేడుకకు వచ్చిన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి సూచనతో మిత్రపక్షమైన సిపిఐ కి ఆత్మ చైర్మన్ కేటాయించడం చాలా సంతోషదాయకమని ప్రభుత్వము నుండి ప్రత్యేకంగా ఆత్మ కమిటీకి నిధులు ఇప్పించగలరని మనవి చేశారు.జిల్లా నాయకులు రఘువీర్ రెడ్డి, నూకల అభినవ్ రెడ్డి, కామ సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# నా మొక్క నా భాధ్యత: హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 18:**వరంగల్ పాపద్మస్ బ్లస్ కన్వర్షన్ హాల్లో జరిగిన చిలుముల్ల సుధాకర్ భాగ్య కుమార్తె హిమ బిందు. సం ల పెళ్లి వేడుకల్లో మనుకోట నుంచి వెళ్లి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి నూరు వరాల మొక్కలను ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ,రాబోయే భావితరాల కోసం నా జీవితాన్ని అంకితం చేసి పూర్తి స్థాయిలో మొక్కలు నాటుకుంటు.దీనిలో భాగంగా మొక్కలు నాటలని సంకల్పంతో ఆదివారం వరంగల్ కు వెళ్లి మొక్కలు ఇచ్చానని అన్నారు.ఈ కార్యక్రమంలో జక్కం ఫ్యామిలి.దాసు. ప్రవీణ్. మంజుల సుజాత. దైద స్రవంతి. అఖిల్.తరుణ్.వర్ష.దీప.పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నెల ఆఖరి వరకు సిపిఐ అన్ని గ్రామ శాఖల మహాసభలు పూర్తి చేయాలి..

● సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి...



**తొలి అక్షరం/రామన్నపేట మే 18:** రామన్నపేట మండల కేంద్రంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం రచ్చ యాదగిరి అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ యాదాద్రి జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర రెడ్డి మాట్లాడుతూ , ఈ నెల ఆఖరి వరకు రామన్నపేట మండలంలో ఉన్నటువంటి సిపిఐ పార్టీ అన్ని శాఖల మహాసభలను పూర్తి చేసుకోవాలని, తర్వాత మండల, జిల్లా మహాసభలను జరుపుకోవడం జరుగుతుందని తెలియజేసారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి సిపిఐ గ్రామ శాఖల మహాసభలను జరుపుకోవాలని, గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా కృషి చేయాలని, గ్రామాల్లో స్థానికంగా ప్రజాప్రతినిధులు లేక చిన్న సమస్యలకు కూడ మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిష్థితి వస్తోందని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ప్రజలకు ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటె ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అమలు అయ్యేలా ఉంటాయని కోరారు.., ప్రభుత్వానికి సమస్యలు ఎన్ని ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.....ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యధర్శి ఊట్కూరి నర్సింహ్మా, సిపిఐ మండల సహాయ ర్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, భగవంత, పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, నర్సింహ్మా చారి, జగన్నాథం, ఊట్కూరి కృష్ణ, రామచంద్రం, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

# వనం లలిత కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన గరిక సత్యనారాయణ

● గరిక పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

**తొలి అక్షర0/రామన్నపేట మే 18:** గరిక ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గరిక సత్యనారాయణ స్థానిక రామన్నపేట లో వనం లలిత చనిపోయిన విషయం తెలుసుకొని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేసినారు అదేవిధంగా దహన సంస్కారాలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు వీరి వెంట మహమ్మద్ నజర్,జమ్మిరుద్దీన్, ఎండి అక్రమ్, వహీద్, పెద్ద బోయినమని, వనం చంద్రశేఖర్, పల్లపు రవి, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, లవనం నరేందర్,కొమ్ము శేఖర్, లంకల ప్రవీణ్,ఘటక నవీన్, లవణం సాయి, తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు




# నూతన వదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

● నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 18:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు రిటైర్డ్ కరెంటు ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి-మంజుల దంపతుల కుమారుడు చి:తరుణ్ రెడ్డి-శ్రీవాన్విత ల వివాహ మహోత్సవనికి హాజరైన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షలు పోలిశెట్టి బాను,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మండలకాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, చల్లా శ్రీపాల్ రెడ్డి,చల్లా పాపి రెడ్డి,మూసిన శ్రీనివాస్, మెర్గు విజయ్,ఈదునూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మన్ మారం రాము



**తొలి అక్షరం/నెక్కొండ మే 18:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన నూతన వధూవరులు మధుకర్, కవిత, ల వివాహ వేడుకకి హాజరై ఆశీర్వదించిన మారం రాము, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నేషనల్ అవార్డు గ్రహీత గురుకులాల రాష్ట్ర సలహాదారులు గడ్డం రమేష్, తోకల కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు (సోమవారం) ప్రజావాణి రద్దు


**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 18:** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు, రవాణా, సంబంధిత అంశాలపై జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో నిమగ్నమై ఉంటారు.కాబట్టి అధికారులందరూ అందుబాటులో ఉండకపోవడంతో నేడు అనగా 19న (సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కోరుతూ వినతులతో కలెక్టరేట్ కు రావొద్దని వెల్లడించారు..

# జీవో నెంబర్ 98ని వెంటనే రద్దు చేయాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 18:** విశ్వ జంపాల న్యాయవాది, గోదావరి జల సాధన సమితి చైర్మన్ మాట్లాడుతూ మున్నేరు పరివాహక ప్రాంతమైన గార్ల, బయ్యారం, డోర్నకల్లు తదితర మండలాలకు మున్నేరు నీళ్ల ఇవ్వకుండా మున్నేరు నీటిని సీతారామ కెనాల్ ద్వారా పాలేరుకు తీసుకపోవడం జల దోపిడిలో భాగమే. గోదావరి జల సాధన సమితి దీన్ని తీవ్రంగా ఖండిస్తుంది. జీ వో నంబర్ 98 నీ వెంటనే రద్దు చేయాలి. 50 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న మున్నేరు ప్రాజెక్టును నిర్మించి గార్ల, బయ్యారం, డోర్నకల్, కారేపల్లి తదితర మండలాలకు సాగు తాగునీరు అందించాలి.


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Irrigation & CAD Department – "Link Canal from Munneru River to SRLIP Palair Link Canal - Earth work excavation, formation of embankment including CM & CD structures works" for an amount of Rs.162.54 Crores – Administrative Approval - Accorded – Orders – Issued.

IRRIGATION & CAD (PROJECTS-III) DEPARTMENT

G.O.Rt.No.98 Dated:17.05.2025

Read:

From the ENC(G) Hyderabad, Lr.No.ENC(G) /Dy.ENC(G) /DCE-KB/DEE5/AEE14/KMM/Munneru Link Canal, Dt:13.02.2025 & 02.04.2025.

&&&

ORDER:

In the circumstances reported by the Engineer-in-Chief (General), Irrigation & CAD Department, Hyderabad vide reference read above and after careful examination of the matter, Government hereby accord administrative approval for the work of "Link Canal from Munneru River to SRLIP Palair Link Canal - Earth work excavation, formation of embankment including CM & CD structures works on Link Canal from Munneru River to SRLIP Palair Link Canal from Mulkanuru (V), Garla (M), Mahabubabad District to SRLIP Palair Link Canal at Km. 37.400 near Buddaram (V), Garla (M), Mahabubabad District" for an amount of Rs.162.54 Crores, subject to following the conditions:

1. The Chief Engineer (I), Khammam shall ensure the provisions made in the estimate are as per the IS codes / guidelines and ensure the correctness of quantities before according technical sanction.
2. The Chief Engineer (I), Khammam shall obtain the approval of alignment & Hydraulic particulars of the canal, designs and drawings of CM & CD works & Guide walls from competent authority.
3. The Chief Engineer (I), Khammam is responsible for the correctness of the classifications of soils for excavation/foundation.
4. The Chief Engineer (I), Khammam shall ensure that the provisions towards SLRB/DLRB are in accordance with GO Ms No.367 I&CAD (PW-COD) Dept., dt.25.8.1990.
5. The Chief Engineer (I), Khammam is responsible for the provision of guide walls.
6. The Chief Engineer (I) Khammam is responsible for utilization of useful material (All soils, HDR, Sand, Hard Rock) from the excavation and proper record shall be maintained.
7. The Chief Engineer (I) Khammam shall ensure the decision on the controlled blasting is confirmed by the committee of Chief Engineers.
8. There should not be duplication of the work with reference Sita Rama Lift Irrigation Project and Palair Link Canal Work.
9. Meeting the expenditure within the BE provision to Department, duly following the orders issued vide G.O.Ms.No.12, I&CAD (P&B) Department, Dt.20.02.2016.

(P.T.O)

## వరంగల్ బహిరంగ సభకు వెళ్లిన ముస్లిములు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 18:** వరంగల్ వక్ఫ్ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టంను నిరసిస్తూ ఆదివారం వరంగల్, ఇస్లామీయ కాలేజీ గ్రౌండ్ జరుగుతున్న భారీ బహిరంగ సభకు, అత్యధిక సంఖ్యలో మహబూబాబాద్ పట్టణ ముస్లిములు బస్సులలో మహబూబాబాద్ వక్ఫ్ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్ళినారు. ఈ బహిరంగ సభకు ముస్లిం పర్సనల్ లా బోర్డు ముఖ్య సభ్యులు, మాస్లిజ్ పార్టీ అధ్యక్షులు సలావుద్దీన్ ఓవైసీ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఫరీద్, ఇస్మాయిల్ నాయక్,వాహెద్, రజాక్, మునీర్, ఇన్నా, ఖలీం, అమీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట మే 18:** రామన్నపేట మండలం లక్ష్మాపురం (కొత్తగూడెం) గ్రామానికి చెందిన ఉప్పు ఈశ్వరయ్య గుప్త దంపతుల కుమార్తె వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో లక్ష్మాపురం తాజా మాజీ సర్పంచ్ ఉప్పు ప్రకాష్ గుప్త కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్మమ్మద్ జమీరుద్దీన్ ఎండి అక్రమ్ ఉప్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులకు పుస్తె మేట్టలు అందజేసిన కందిమల్ల గోపాల్ రెడ్డి ప్రేమలతో దంపతులు


### - కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కందిమల్ల యువసేన చైర్మన్



**తొలి అక్షరం/రామన్నపేట మే 18:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నోముల కృష్ణ సోదరి వివాహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులుకందిమల్ల యువసేన చైర్మన్ కందిమల్ల గోపాల్ రెడ్డి గోపాల్ రెడ్డి ప్రేమలతో దంపతులుహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి పుస్తే మేట్టలు అందజేసినారుకందిమల్ల యువసేన తరపున ఎల్లవేళలాకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపినారు

## ఆదర్శ వివాహాలు ప్రోత్సహించాలి

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 18:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో సాదుల ఆకాష్- అమృత వర్ష ల ఆదర్శ వివాహం జరిగింది. ఈ వేడుకకు మా అసోసియేషన్ అధ్యక్షుడు, బొడ్డుపల్లి ఉపేంద్రం కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బొడ్డు పెల్లి ఉపేంద్రం మాట్లాడుతూ కులాలు మతాల పట్టింపు వల్ల ఎందరో అమాయకులు ప్రేమ వివాహాలు చేసుకోకుండా ఆత్మహత్యలు చేసుకుంటూ వారి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు. వాటిని నివారించాలంటే ఆదర్శ వివాహాలు భారతదేశ వ్యాప్తంగా ప్రోత్సహించాలని కుల మతాలకు అతీతంగా సమాజంలోని ప్రజలు, మేధావులు, రాజకీయ పార్టీలు అందరు ఆలోచించి ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి కొమురమ్మ, శ్రీనివాస్, మాధురి, మధుబాబు, హేమ, మెహర్, సుహాస్, పర్నిత, రాము,సుహాన్ పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలోని పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం రోజున ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వడ్ల నాణ్యతను పరిశీలించారు. లారీల జాప్యం లేకుండా లారీ యజమానులతో చరవాణి ద్వారా మాట్లాడిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఓనర్లు లారీలను పంపడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దశదినకర్మలో పాల్గొన్న పద్మశాలి సంఘం నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:**యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిక్కా వెంకటేశం కుమారుడు చిక్కా ప్రసన్నకుమార్ గత కొన్ని రోజుల క్రితం మరణించారు. ఆదివారం రోజున దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు,పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సుల్తాన్ పురుషోత్తం, నల్ల దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

## కసిరబోయిన వారి వివాహానికి హాజరైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని శివ సాయి ఫంక్షన్ హాల్లో ఆరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కసిరబోయిన సత్తమ్మ-బాలయ్యల కుమారుడు రాఘవేంద్ర యాదవ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్,వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, అధ్యక్షుడు మల్లికార్జున చైర్మన్ కసిర బోయిన లింగయ్య యాదవ్, వలిగొండ మండలం ఓబిసి అధ్యక్షులు చిలుక మర్రి కనుక చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్, కసిరబోయిన చిన్న నరసింహ, దామర అనంత చారి,ఆవుల అంజయ్య,కసిర బోయిన మచ్చగిరి, కశిర బోయిన వెంకటేశం, గడ్డల మల్లేశం, తదిత్తులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత-మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం, పట్టణం వాస్తవ్యులు రాచమల్ల సత్తయ్య-సరిత దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి-మాజీ డిసిసిబి చైర్మన్,టెస్కాబ్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు. వీరివెంటా మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారుపాక యాదయ్య మృతి

- ఐదు వెయ్యిల ఆర్థిక సహాయం అందించిన కేహేచ్ఆర్ ఫౌండేషన్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారుపాక యాదయ్య మరణించడం జరిగింది. మృతదేహానికి కండువా కప్పి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల అర్దీప్ రెడ్డి వారి సహకారంతో కూరెళ్ల తాజీమాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య చేతుల మీదుగా వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి, జిల్లా నాయకుడు ఉప్పల నరసింహ మండల యువజన విభాగం కార్యదర్శి నిమ్మనగోటి గణేష్, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్, సాంస్కృత విభాగం మండల కార్యదర్శి ఎల్లంకి స్వామి, మండల నాయకులు భాష బోయిన యాద మల్లయ్య, దొంతరబోయిన వెంకటయ్య, గ్రామ నాయకులు నార్కట్పల్లి ఐలయ్య, నార్కెట్పల్లి ప్రేమ్ కుమార్, గడ్డం నగేష్, భాష బోయిన శంకరయ్య, మారుపాక పరశురాములు, పొన్నం మచ్చగిరి, నార్కట్పల్లి యాదయ్య, నార్కట్పల్లి మచ్చగిరి, ఉప్పల నవీన్, మారుపాక ముత్తయ్య, కోటమర్తి వెంకటయ్య, భాష బోయిన మల్లేష్, నిమ్మల రవి, తదితరులు పాల్గొన్నారు.

## 20న తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజున బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చెంద్రశేఖర్ రెడ్డి విచ్చేసి పత్రికా మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు, ప్రశంసలు తెలుపుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మరియు మన ఐక్యత చాటడానికి, నేషనల్ ఫర్ సిటిజన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మే 20వ తేదీన సాయంత్రం 4గంటలకు జిల్లా కేంద్రంలో తిరంగా ర్యాలీ విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య ఎస్సీ మోర్చా మండల జనరల్, సెక్రెటరీ గజ్జల్లి మధు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జగదేపూర్ చౌరస్తా ఆర్కే హాస్పిటల్ పక్కన శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ చర్మ వ్యాధులతో బాధపడుతున్న వారందరికీ పరీక్షలు చేసి అనంతరం ఉచితంగా తగిన మందులు అందజేశారు. రాబోయే కాలానికి అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పట్టణ మరియు పరిసర ప్రాంతాల దాదాపు 80 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

- అఖిలపక్ష నాయకులతో మండల అభివృద్ధి కోసం సమావేశం
- మోటకొండూరు మండలాన్ని అన్ని రంగాల్లోలు అభివృద్ధి చేస్తా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోటకొండూరు గ్రామపంచాయతీకి వాటర్ ఫిల్టర్ ను విరాళంగా ఇచ్చి ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అఖిలపక్ష పార్టీల నాయకులు కలిసి ప్రారంభించారు.



అనంతరం మండలంలోని రైతు వేదికలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజ్ సభ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు పరువురు మాట్లాడుతూ మండలం ఏర్పడి గత ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా మండల సమగ్ర అభివృద్ధి కొరకు మండలంలో ఉన్నటువంటి సమస్యలపైన మండల అభివృద్ధిలో భాగంగా అన్ని శాఖలకు సంబంధించిన నూతన పక్క భవనాలను నిర్మించుకొనుటకై అఖిలపక్ష పార్టీల నాయకులు కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం,బిజెపి, తెలుగుదేశం,బీఎస్పీ నాయకులు పాల్గొని మండల అభివృద్ధి కొరకు పలు రకాల సూచనలు సలహాలు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిని చేసేందుకు కృషి చేస్తానని దీనికి అఖిలపక్ష నాయకులు సహకరించాలని కోరారు. అనంతరం వారు సూచించిన సలహాలు సూచనలు పరిగనిలోకి తీసుకుంటూ సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎల్లెంల సంజీవరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజ్, జిల్లా నాయకులు కొంత మోహన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ కొమురయ్య, రామకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇల్లందుల మల్లేష్ , తండ రంగయ్య, బాలయ్య, సిపిఐ నాయకులు బొల గాని సత్యనారాయణ, గాదెగాని మాణిక్యం,సిపిఎం నాయకులు బొలగాని జయరాములు, బిజెపి నాయకులు శ్రీధర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి రవీందర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య,తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనంతుల నరసింహారెడ్డి, గడ్డం అంజయ్య, మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, పచ్చిమట్ల మాధవి, బోట్ల కవిత ,తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన మెడబోయిన గణేష్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పక్కీరగూడెం తాజామాజీ సర్పంచ్ మెడబోయిన గణేష్ అనారోగ్యం కారణంగా అస్వస్థతకు గురి కావడంతో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# మృతుడు మోత్కూర్ శంకరయ్య కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో కొద్దీ రోజుల క్రితం గ్రామ పంచాయతీ సిబ్బంది మోత్కూర్ పద్మమ్మ భర్త మోత్కూర్ శంకరయ్య మరణించారు . మృతుని కుటుంబ సభ్యులను తాజామాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా , తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వెల్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ సందర్భంగా కోడిత్యాల నరేందర్ గుప్తా మాట్లాడుతూ మృతి చెందిన మోత్కూర్ శంకరయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాజామాజీ వార్డు సభ్యులు పెద్దగాని వెంకటయ్య గౌడ్ , కాంగ్రెస్ నాయకులు మేడి చంద్రయ్య,వస్తుపుల అంజయ్య , లోడి మచ్చగిరి గౌడ్ , కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్ , మృతుని కుటుంబ సభ్యులు , బంధువులు తదితరులు పాల్గొన్నారు .

# అలుపెరుగని పోరాట యోధుడు కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని సిపిఐ(ఎంఎల్) ఎన్డీఆర్ కార్యాలయంలో ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వస్పరి బాలమల్లేష్ అధ్యక్షతన కామ్రేడ్ ఎక్కిరి ధర్మన్న 20వ వర్ధంతి నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జన్నె మల్లేష్ మాట్లాడుతూ ప్రజా ద్రోహులు, లంపేన్ గ్యాంగు అరాచకులు కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్నను హత్య చేసి నేటికీ 20 సంవత్సరాలు నిండిన కామ్రేడ్ ధర్మన్నను భౌతికంగా నిర్మూలించారే తప్ప, ఆయన ఉద్యమ స్వరూపాన్ని, పోరాటపటిమను ప్రజల నుండి దూరం చేయలేకపోయారని తెలిపారు.ప్రజల కోసం పనిచేసిన కమ్యూనిస్టు విప్లవకారులు నిత్యం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని, వారికి మరణం లేదని అన్నారు. ఈ సభకు ముందు కామ్రేడ్ ధర్మన్న చిత్రపటానికి ఎఐకెఎంఎస్ జిల్లా కోశాధికారి కొత్తపేట చంద్రయ్య మరియు ఇతర కామ్రేడ్స్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి,ఐఎఫ్టీయు రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య, పిఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి, పివైఎల్ రాష్ట్ర నాయకులు పి నాగరాజు, పార్టీ,ప్రజాసంఘాల నాయకులు ఎం సత్తయ్య, కె సునీత,పి సునీల్ , ఎన్ లక్ష్మీ నరసయ్య పాల్గొన్నారు.

# దుర్గమ్మ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మునగాల తుర్కపల్లి గ్రామంలో ఆదివారం రోజున దుర్గమాత కళ్యాణ మహోత్సవం వేడుకల్లో పాల్గొనీ ప్రత్యేక పూజలు చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా భీమా నాయక్, మత్స్యగిరీ శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయం కమిటీ అధ్యక్షుడు కోమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి,వలిగొండ మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు సత్తిరెడ్డి,ప్రజల మనిషి సీనియర్ నాయకులు డేరింగ్ అండ్ డైనమిక్ లీడర్ తుమ్మల యుగేందర్ రెడ్డి, ఎలిమినేటి సురేష్, మాజీ ఎంపిటిసి పలుసం సత్తీష్ గౌడ్, నాయకులు తుమ్మల మదుసుదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులంలో ఇంటర్ దరఖాస్తులకు ఆహ్వానం: ప్రిన్సిపాల్ యాదగిరి



**తొలి అక్షరం/సంగారెడ్డి మే 18:** సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ లోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో 2025 హ 2026 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరం లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యాదగిరి మాట్లాడుతూ కళాశాలలో గల ఎంపీసీ, బైపీసీ కోర్సులకు గాను మొత్తం 80 సీట్లు ఉన్నాయని వాటి కోసం ఈ నెల 20 వ తారీఖున ఉదయం పది గంటలకు కళాశాలలో నిర్వహించే కౌన్సిలింగ్ కు హాజరవ్వాలని కోరారు. ఈ సదవకాశాన్ని సదరు విద్యార్థులు సదరు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మే 22న జరిగే " హిందూ ఏక్త యాత్ర"ను విజయవంతం చేయాలి

**• బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ...**



**తొలి అక్షరం/కరీంనగర్ , మే 18:** హనుమాన్ జయంతి రోజున ప్రతి ఏటా హిందూ ఏక్తా యాత్ర నిర్వాహకులు ,కేంద్ర మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్న " హిందూ ఏక్తాయాత్ర " ఈనెల 22న జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాన్ని కొత్తపల్లి బిజెపి శ్రేణులు విజయ వంతం చేయాలని కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కొత్తపల్లి బిజెపి నాయకులు , కార్యకర్తలతో హిందూ ఏక్తా యాత్ర సన్నాక సమావేశం జరిగింది . ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రప్రదమంగా కరీంనగర్లో పదేళ్ల క్రితం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హిందూ ఏక్తా యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా హిందూ ఏక్తాయాత్ర నేడు హిందువుల సంఘటితశక్తి కి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర మరింత వైభవంగా జరిగేలా తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు యాత్ర ప్రారంభమై, పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగే యాత్ర కొనసాగు తుందని, రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరై విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రతి సమావేశంలో కొత్తపల్లి పట్టణ హరీష్, నాయకులు కంచె శేఖర్ శివకుమార్, పల్లె శ్రీనివాస్, పరశురాములు, రవి ప్రసాద్, రాజేంద్రప్రసాద్, యువమోర్చా నాయకులు ప్రశాంత్ పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటి నుండి వచ్చేలా ప్రచారం చేయండి...

**• హిందూ ఏక్తా యాత్ర మండల ఇంచార్జి ఏలేటి చంద్రారెడ్డి**



**తొలి అక్షరం/కరీంనగర్ మే18:** మే 22 న కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయడం కోసం ప్రతీ ఇంటి నుండి హాజరయ్యేలా ప్రచారం చేయాలని హిందూ ఏక్తా యాత్ర మండల ఇంచార్జి ఏలేటి చంద్రారెడ్డి పేర్కొన్నారు.బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సన్నాహాక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా నిర్వహించినట్లుగానే ఈ ఏడాది కూడా యాత్ర ను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లో హిందువుల పై దాడులు జరుగుతున్నా కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. కాశ్మీర్ లోని పహాల్గామ్ లో హిందువుల మీద జరిగిన ఉగ్రవాదుల దాడుల విషయంలో మరోసారి జరగకుండా దేశంలోని హిందువులంతా ఐకమత్యంగా ఉంటూ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రచారం చేసేందుకు గోడ పత్రిక లను ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఉపాధ్యక్షులు తమ్మనివేని రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా నాయకులు బోనాల మోహన్,వేల్పుల రవీందర్ యాదవ్,రామిడి మల్లారెడ్డి,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,తొర్తి సంతోష్,వేల్పుల ఓదయ్య యాదవ్,కార్యకర్తలు ఉప్పులేటి జీవన్,బొడ్డు అశోక్, పుట్ట ఓంకార్,రేగూరి సుగుణాకర్,జంగ సునీల్ రెడ్డి,కూన సంపత్,పాశం వెంకటయ్య,ప్రదీప్ రెడ్డి, అల్లెపు కుమార్,అందె శేఖర్,రామిడి మహేందర్ రెడ్డి,బండి అఖిల్,వీణవంక అంజయ్య,బుడిగె మహేష్,గుంటుక శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో తొలిసారి హెలికాప్టర్ సేవలు

**• జాయ్ రైడ్ ద్వారా సరస్వతి పుష్కర ఏర్పాట్లు**

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**తొలి అక్షరం/కాళేశ్వరం.మే 18 :** ఆదివారం కాళేశ్వరంలో జాయ్ రైడ్ ద్వారా సరస్వతి పుష్కర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కరీంనగర్ సిపి గౌస్ అలం, కరీంనగర్ స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్.ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాయ్ రైడ్ ద్వారా సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పుష్కర ఘాట్‌లు, రహదారి సదుపాయాలు, శానిటేషన్, శుద్ధీకరణ చర్యలు, టెంట్ సిటి, స్టాళ్లు, భద్రతా ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు జాయ్ రైడ్ హెలికాప్టర్ ద్వారా త్రివేణి సంగమం, కాళేశ్వర దేవస్థానం, కాళేశ్వరం చుట్టు ప్రక్కల అడవులు తదితర అందాలను వీక్షించడానికి జాయ్ రైడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షర0/రామన్నపేటమే 18:** రామన్నపేట మండలంలోని బోగారం గ్రామంలో గల సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరిగిన నిధాన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ వర్కాల గుణశేఖర్ వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశంఇంద్రపాలనగరం గ్రామ శాఖ అధ్యక్షులు విక్రమ్ పటేల్నోముల పెద్ద శంకర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు: తాసిల్దార్ నాగరాజు



**తొలి అక్షరం/నరసింహుల పేట మే 18:** నర్సింహుల పేట మండలం లోనే కొమ్ముల వంచ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్.లను పట్టుకున్నట్లు స్థానిక తహసిల్దార్ నాగరాజు ఆదివారం తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆకేర్ వాగులో అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చీరలు తప్పవని ఆయన హెచ్చరించారు పోలీస్ స్టేషన్ కు తరలింపు చేసినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, ఎంపీ





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 18:** మహబూబాబాద్ మున్సిపల్ పరిధి, ఎన్టీఆర్ గార్డెన్స్ ప్రక్కన ఉన్న పి ఎస్ ఆర్ కన్వెన్షన్ నందు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కుమారుడు ఆకాష్-అమృత వర్ష ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళీ నాయక్, మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరికే బలరాం నాయక్ వారితో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- చాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో ఏకే లాండ్స్ అండ్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు రాములు యాదిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు ప్రస్తుత ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నటువంటి బాలగంగాధర్ రెడ్డి హాజరయ్యారు.పూర్వ విద్యార్థులు మహేష్ కృష్ణ, కుమార్ రెడ్డి ,ఈసాక్ మురళి, కంది వెంకట్ రాంరెడ్డి ,మరియు సుమిత, అలివేల, విజయలక్ష్మి , విజయ ,ముంతాజ్, రాజయ్య , శ్రీశైలం ,అంజిరెడ్డి , మదార్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే18:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. హాజరైన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యని మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అఖిల పక్షం నాయకులు,ప్రజలు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికారు

## హిందూ ఏక్తా యాత్ర సన్నిహిక సమావేశం

**తొలి అక్షరం/గంగాధర, మే 18:** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలంలోని మధురానగర్ లో భారతీయ జనతా పార్టీ గంగాధర మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గారి అధ్యక్షతన గంగాధర మండల మధురానగర్ రామాలయంలో హిందూ ఏక్తా యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూ ఏక్తా యాత్ర గంగాధర మండల ఇన్చార్జ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి రావడం జరిగినదిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 22న జరిగే హిందూ ఎక్ తా యాత్రను విజయవంతం చేసేలా ప్రతిష్ట ప్రణాళికను రూపొందించుకొని, పెద్ద ఎత్తున గంగాధర మండల కేంద్రం నుండి మరియు వివిధ గ్రామాల నుండి ప్రజలు ,యువకులు, స్వచ్ఛందంగా తరలివచ్చేలా త్వరితగతిన ఏర్పాట్లు చేసుకోవాలని నాయకులకు హితవు పలకడం జరిగినది.

## కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో సాయంత్రం భాగవత భక్తి రసం ఆధ్యాత్మిక ప్రవచనం ప్రారంభం



**తొలి అక్షరం/కాళేశ్వరం, మే18:** శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో పుష్కరాల సందర్భంగా ప్రత్యేక ఆధ్యా త్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం నుండి మూ డు రోజుల పాటు ప్రసిద్ధ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, టీవీ జ్యోతిష్య శాస్త్ర ఆధ్యాత్మిక పండితులు శ్రీ పాలేపు చంద్రశేఖర శర్మ ప్రవచనాలు ప్రారంభమయ్యాయి."భాగవత భక్తి రసం" అనే అం శంపై ఆయన ప్రసంగిస్తూ, భక్తి మార్గం, ధర్మం, నైతిక విలువల ప్రాధాన్యతలపై శ్రద్ధాజనులకు లోతైన సందేశాలు అందించారు. దేవస్థాన ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఈ ప్రవ చనాన్ని ఆస్వాదించారు.ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు ఈ కార్యక్రమ ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వ హించారు. మరో రెండు రోజుల పాటు ఈ ప్రవచనాలు ప్రతి రోజూ సాయంత్రం నిర్వహించబడతాయని ఈఓ. మహేష్ తెలిపారు.

## ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

**తొలి అక్షరం/భూపాలపల్లి టౌన్, మే18:** జిల్లా యంత్రాంగం కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాల విధుల నిర్వహణలో ఉన్నందున 19వ తేదీ సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని ఆయన సూచించారు.



# రైతులకు అండగా జిల్లా యంత్రాంగం

- **జిల్లా కలెక్టర్ నిరంతర సమీక్షలు, పర్యవేక్షణలతో కొనుగోళ్లలో గణనీయమైన వృద్ధి..**
- **జిల్లా స్థాయి అధికారులు, మండల స్పెషల్ అధికారులు, తహసీల్దార్లతో నిరంతరం సమీక్షలు జరిపి సజావుగా కొనుగోలు జరిగేలా కలెక్టర్ ఆదేశాలు జారీ**
- **రైతులు ఎటువంటి ప్రలోభాలకు గురికావొద్దు**
- **అనవసర వదంతులు నమ్మవద్దు**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 18:** జిల్లా యంత్రాంగమంతా రైతులకు అండగా ఉందని జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ. ప్రేమ్ కుమార్, డీఎం సీఎస్ కృష్ణవేణి పేర్కొన్నారు.ఆదివారం, జిల్లాలోని తొర్రూరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, లతో కలిసి (ప్రెస్ మీట్) నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ. ప్రేమ్ కుమార్, డీఎం సీఎస్ కృష్ణవేణి మాట్లాడుతూ.రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.యాసంగి 2024-25 కాలానికి సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు లక్షా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, గత రబీ సీజన్ తో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ మూడింతల దిగుబడి పెరిగిందని, ఇప్పటివరకు జిల్లాలో 75 శాతం ధాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ నిత్యం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, ధాన్యం సేకరణ, తరలింపును సమర్థవంతంగా నిర్వహించడానికి 18 మండలాల తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులను పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందని, కానీ రైతులు కొంత మంది స్వార్థపరుల, వ్యక్తిగత రాజకీయాల వదంతులను నమ్మి ధర్నాలకు ఉపక్రమిస్తున్నారన్నారని, దీని వల్ల ఎవరికీ ఉపయోగం ఉండదన్నారు.తొర్రూరు మండలం ఔతాపురం, తొర్రూరు, అమ్మాపురంలలో రైతులు ధర్నా చేపట్టారని, ఈ సెంటర్లో ప్రతి రోజు లారీలు పెట్టినప్పటికీ రైతులు అదనపు లారీలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా లారీలను కూడా ఎప్పటికప్పుడు సమకూరుస్తున్నామని తెలిపారు.ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచుల సమాచారం పట్ల రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించి రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు జరగడం వల్ల రైతులకు వేగవంతంగా నగదు చెల్లింపులు చేస్తున్నామని, కేంద్రానికి వచ్చే ప్రతి గింజ కొనడం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలని కలెక్టర్ నిరంతరం సమీక్షలతో ఆదేశిస్తున్నారన్నారు.కాగా, ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 25889 మంది రైతుల నుంచి సన్న ధాన్యం లక్షా 7 వేలు మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 26475 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 173 కోట్లను రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు.ఇదే సీజన్ లో గత ఏడు 2023-24 సంవత్సరంలో 33850 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, 2024-25 సంవత్సరంలో ఇప్పటివరకు చూసుకుంటే గణనీయంగా లక్షా 27 వేల 224 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. ఇంకా తేమ శాతం రాని ధాన్యం కేంద్రాల్లో ఉందని, వాటికి సంబంధించిన కొనుగోళ్ల ప్రక్రియ కూడా పూర్తయితే కొనుగోలులో మరింత వృద్ధి నమోదు అవుతుందని వెల్లడించారు.అధికార యంత్రాంగం ఈ దిశగా రైతులకు ఎప్పటికప్పుడు వాతావరణంలో చోటు చేసుకునే మార్పులను తెలియజేస్తూ అప్రమత్తం చేస్తున్నామని, ధాన్యం కూడా ఎక్కడ తడవకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. జిల్లాలో ఇంకా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, దానికి అనుగుణంగా 56 వేల మెట్రిక్ టన్నుల మిల్లింగ్ సామర్థ్యం ఉందని, గోనె సంచులు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా అందుబాటులో ఉన్నాయని, కావున రైతులు ఎలాంటి చెందాల్సిన అవసరం లేదని, కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం, అక్రమాల గురించి మా దృష్టికి వచ్చిందని, అలాంటి కొనుగోలు కేంద్రాలను గుర్తించడం జరిగిందని, వాటి మీద దర్యాప్తు చేసి బాధ్యులపై ఖచ్చితంగా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# గత పాలకుల తప్పిదాల వల్ల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యింది...

- **పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక**
- **ప్రారంభించినాక నెల రోజులకే డైనమిక్ లైటింగ్ సిస్టమ్ పని చేయకపోతే మాదా భాద్యత**
- **ఇంచార్జి మంత్రి మరియు జిల్లా మంత్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు**
- **నాణ్యత లోపించింది కాబట్టే ఐల్యాండ్స్ దెబ్బతిన్నాయి.**
- **స్మార్ట్ సిటీ నిధులు పదహారు కోట్లు వెచ్చించిన బయో మైనింగ్ మిషన్ ఫెయిల్ కావడానికి కారణం ఎవరు**
- **సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్...**



**తొలి అక్షరం/కరీంనగర్,మే18:** గత పాలకుల తప్పిదాల వల్ల,నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడం వల్ల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యిందని దానికి పారదర్శ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడమేంటని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.కరీంనగర్ కళలతో కళాకారులతో అభివృద్ధి సంక్షేమంతో కలకలలాడుతుందని పచ్చ కామెర్లోళ్లకు లోకమంతా పచ్చగానే కనిపిస్తోందని బిఆర్ఎస్ శాసనసభ్యులు గంగుల కమలాకర్,పాడి కౌశిక్ రెడ్డి లను మాజీ బిఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా అర్హులకు మాత్రమే ఇచ్చే విధంగా ఎవరి ప్రమేయం లేకుండా జరుగుతుందని అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గత బిఆర్ఎస్ పాలనలో ఏపథకమైనా పింక్ చొక్కాలకు మాత్రమే వర్తించేదని నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కేబుల్ బ్రిడ్జిపై డైనమిక్ లైటింగ్ కోసం ఆరు కోట్లు ఖర్చు పెట్టారని టెండర్ ప్రక్రియలో దాని భాధ్యత భద్రత మరచిపోవడం వల్ల వెలిగించిన నెల రోజుల్లోనే విలువైన సామగ్రి దొంగల పాలయ్యాయని దానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడమేంటని ప్రశ్నించారు.కోట్ల రూపాయల ప్రజా ధనం ఖర్చుపెట్టి ఐల్యాండ్లు సుందరీకరణ చేశారు కానీ నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల రెండు మూడు సంవత్సరాలలోపే ఎక్కడికక్కడ ఊడి పోతున్నాయని నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.స్మార్ట్ సిటీ నిధులు పదహారు కోట్లు ఖర్చు పెట్టి డంపు యార్డులో బయో మైనింగ్ మిషన్ ఏర్పాటు చేస్తే అది ఎందుకు పనికి రాకుండా పోయిందని దానికి భాధ్యత ఆనాటి బిఆర్ఎస్ పాలక వర్గానిది కేంద్ర ప్రభుత్వ నాయకులది కాదా అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ నాయకుల వైఖరి దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఉమ్మడి జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. దన్నసింగ్,జిడి రమేష్, కోడూరి రవీందర్ గౌడ్,బత్తిని చంద్రయ్య, మార్క రాజా గౌడ్,నదీమ్,సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


# కరీంనగర్‌ను భ్రష్టు పట్టించింది బిఆర్ఎస్ కాదా..?

- **నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే**
- **10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని వైఫల్యం బిఆర్ఎస్‌ది..**
- **పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**

**తొలి అక్షరం/కరీంనగర్ మే 18:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చూసి ఓర్చుకోలేని మాజీ మంత్రి, కరీంనగర్ శాసన సభ్యుడు గంగుల కమలాకర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది.10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ కరీంనగర్ ను కాకవీకాలం చేసి నాలుగు జిల్లాలుగా విడదీసిన ఘనత టీఆర్ఎస్ పార్టీది కాదా? కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది కాదా అలాగే కొత్త రేషన్ కార్డులను ప్రతి గ్రామంలో ఇస్తుంది అది కమలాకర్ గారికి కనబడుట లేదా కావాలంటే ఆయన స్వయంగా వెళ్లి గ్రామ గ్రామం తిరుగుతూ ఒకసారి ఇందిరమ్మ ఇల్లు అదే విధంగా రేషన్ కార్డులకు సంబంధించినటువంటి సమాచారాన్ని తెలుసుకుంటే మంచిది స్మార్ట్ సిటీ పేరు మీద 100 కోట్ల రూపాయలు వస్తే అప్పుడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నగర అభివృద్ధి విషయంలో వెనుకడుగుకు టిఆర్ఎస్ కారణం కాదా?? మీరు వేసిన తీగల వంతెన పైపై మెరుపులే తప్ప పూర్తిస్థాయిలో నాణ్యమైనదిగా ఎందుకు చేయలేకపోయారో మాజీ మంత్రి గంగుల కమలాకర్ గారు చెప్పాలి చివరకు అభివృద్ధి పేరుతో కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పేరును కేసీఆర్ గెస్ట్ హౌస్ గా మార్చి అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి మెప్పు కోసం ప్రాకులాడి గెస్ట్ హౌస్ పేర్లు కూడా మార్చిన ఘనత మీది...కేవలం కుటుంబ పాలనలో నడిచిన బి ఆర్ ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేసింది నిజం కాదా? జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎవరని గంగుల అడగడం హాస్యస్పదం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా గురించి మాట్లాడే మాజీ మంత్రి ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన కొండగట్టు వేములవాడ యొక్క అభివృద్ధి కోసం అప్పుడు ఎందుకు మాట్లాడలేదు... రాష్ట్రంలో అధికారం కోల్పోతే తప్ప గంగుల కమలాకర్ గారికి అభివృద్ధి గుర్తుకు రాదా ..? కరీంనగర్ జిల్లా ప్రజలకు ఏం చేశారో పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జిల్లా కేంద్రాన్ని ఏం అభివృద్ధి చేశారో గంగుల కమలాకర్ శ్వేతపత్రం విడుదల చేయాలి. .కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల లోపే జిల్లా కేంద్రం అభివృద్ధితో పాటు నియోజకవర్గాల వారీగా నిధులు కేటాయిస్తూ ఉంటే అది చూసి ఓర్చుకోలేని టిఆర్ఎస్ నాయకులు గగోలు పెడుతు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ పార్టీని ఆ పార్టీ నాయకులను ప్రజలు పట్టించుకునే రోజులు పోయాయని బి ఆర్ఎస్ ఎస్ నాయకులు గుర్తించాలి.



## బీఆర్ఎస్‌లో చీలిక ఖాయమన్న బీజేపీ నేత



**హైదరాబాద్, మే 17:** బీఆర్ఎస్‌లో నాలుగు స్తంభాలాట నడుస్తోందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీష్ రావ్ నేతృత్వంలో బీఆర్ఎస్ చీలిక దిశగా అడుగులు వేస్తోందన్నారు. పది మంది ఎమ్మెల్యేలు వెళ్లిపోతే బీఆర్ఎస్ఎల్పీ చీలిపోతుందన్నారు. తండ్రీ, కొడుకు, కూతురు, అల్లుడు మధ్య విభేధాలు ఉన్నాయని తెలిపారు. రజితోత్సవ సభలో కేటీఆర్‌దే పెత్తనమని.. కవిత,హరీష్ రావులకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదని తెలిపారు. హరీష్, కవితలు డమ్మీగా మిగిలారని అన్నారు. వివిధ కారణాలతో కేసీఆర్ క్రియాశీలకంగా ఉండటం లేదని.. సభలో కూడా అంత యాక్టీవ్‌గా లేరన్నారు.తన తరువాతి బీఆర్ఎస్ చీఫ్ కేటీఆర్ అని పరోక్షంగా ఇండికేషన్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. డీఫాల్ట్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ కొనసాగుతున్నారని.. కేసీఆర్ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారన్నారు. సభలో తండ్రీకొడుకులు కీలకంగా వ్యవహరించారని అన్నారు. కవిత, హరీష్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పుకొచ్చారు. కవిత ఒంటరి అయ్యిందని... ఆదిపత్య పోరు తారా స్థాయికి చేరిందని పేర్కొన్నారు. కవిత తీసుకున్న తెలంగాణ తల్లి మార్పు, పూలే విగ్రహం ఏర్పాటుకు పార్టీ నుంచి మద్దతు రాలేదన్నారు. మహిళా సమానత , సామాజిక తెలంగాణ సాధన అంశంలో బీఆర్ఎస్ విఫలమైందన్న వ్యాఖ్యలు వ్యూహాత్మకమే అని వెల్లడించారు. పదవులు, ఆస్తులు అన్నీ కేటీఆర్ కేనా అంటూ లేఖాస్త్రంలో కవిత తిరుగుబాటు చేశారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనపై కవిత విమర్శలు చేస్తున్నారని.. కేసీఆర్‌కు రాసిన లేఖ త్వరలోనే బయటపెట్టే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఉద్యమంలో జాగృతి కృషి ఉందని.. వాస్తవాలు బయటపెట్టాలని కవిత అనుకుంటున్నట్లు తెలిపారు. కేటీఆర్‌కే అన్ని ఇస్తుండటంతో కవిత తిరుగుబాటు జెండా ఎగురవేశారన్నారు.తనను రాజకీయంగా అణిచి వేసేందుకు కేటీఆర్ కుట్ర చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారని వ్యాఖ్యలు చేశారు.

## రేవంత్ ప్రభుత్వంపై బీజేపీ ఎంపీ ప్రశ్నల వర్షం



**ఆదిలాబాద్:** ఆదివాసీ, గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను జిల్లాలకు పంపకుండా ఐదారు నెలలుగా రేవంత్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ అన్నారు. ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ కార్యకలాపాలకు వాడుకుంటుందని ఆరోపించారు. అలాగే అత్యంత పేదవారైన ఆదివాసీల కోసం ఇచ్చిన ఇళ్లను వారు నిర్మించుకున్నారని.. వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కాకుండా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కూడా ఆదివాసీ, గిరిజనులకు ఇవ్వడం లేదని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ మండిపడ్డారు.ఆదివాసీ విద్యార్థుల స్కాలర్ షిప్ కోసం గత అక్టోబర్‌లోనే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినా నిధులను రేవంత్ ప్రభుత్వం ఎందుకు చెల్లించడం లేదని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ప్రశ్నించారు. విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావడానికి, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని తెలిపారు. ఆ నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.300 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇవే కాకుండా ఆదివాసీ గిరిజనులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం కేటాయించిన నిధులు కూడా విడుదల చేయలేదని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన నిధులను ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. గిరిజన, ఆదివాసీలను ఎంత మోసం చేస్తున్నారనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. సోమవారంలోగా ఈ నిధులను తక్షణమే విడుదల చేయాలని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నేతలను అదుపులో పెట్టుకోవాలి: రాంచందర్‌రావుకాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం అయితే బీజేపీ కార్యాలయం వద్ద బందోబస్తు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ సీనియర్ నేత రాంచందర్ రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ నేతలను అదుపులో పెట్టుకోవాలని.. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీజేపీ కార్యాలయం మీద దాడులు చేస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ కార్యకర్తల విధానం మారకపోతే గాంధీభవన్ కూడా ఉండదని వార్నింగ్ ఇచ్చారు. ఎక్కడో ఏదో జరిగితే ఇక్కడ బందోబస్తు ఏమిటని ప్రశ్నించారు. ఎప్పుడూ లేని కల్చర్‌ను తెలంగాణకు తీసుకుని రావడం మంచిది కాదని రాంచందర్ రావు హితవు పలికారు.

## మంత్రివర్గ విస్తరణపై మహేష్ గౌడ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**నిజామాబాద్:** మంత్రివర్గ విస్తరణపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈనెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని అన్నారు. వివిధ సమీకరణాల వల్లే మంత్రివర్గ విస్తరణలో కొంతమేర జాప్యం జరుగుతోందని చెప్పారు. తమ ప్రభుత్వంలో మంత్రులు అందరూ కలిసే ఉన్నారని కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు.మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కావాలనే వక్రీకరించారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్‌లో కేసు పెడతామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న విధానాన్ని తెలంగాణలో అమలు చేస్తామని చెప్పారు. ఈనెల 26, 27 తేదీల్లో టీపీసీసీ కార్యవర్గం ఖరారయ్యే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో సీఎం మార్పు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారమేనని విమర్శించారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ఆరోపించారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన సర్వ సాధారణం, మహిళలకు కాంగ్రెస్‌లో ఉన్న ప్రాధాన్యం మరే పార్టీలో లేదని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరికీ రూ.10వేలు వేసిన మోదీ ప్రభుత్వం..

**హైదరాబాద్ :** టెక్నాలజీ పెరిగిన కొద్దీ ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ పోస్టులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇదే సమయంలో మోదీ ప్రభుత్వం కొత్తగా ఓ స్కీమ్ ప్రారంభి ంచిందని సోషల్ మీడియా పోస్ట్ వెలుగు లోకి వచ్చింది. అందులో మోదీ ప్రభుత్వం కొత్తగా ఓ ప్రాజెక్టు ఆరంభించినట్లు ప్రభుత్వ వెబ్‌సైట్ మాదిరిగా ఉన్న ఓ సైట్ తెలిపింది. దీని ద్వారా ప్రతి ఒక్కరూ రోజూ రూ.10 వేలు సంపాదించవచ్చని వెల్లడించారు. ఈ క్రమంలో రిజిస్టర్ చేసుకోవాలని, మీ వివరాలను నమోదు చేయాలని కోరింది. ఇప్పటికే అనేక మందికి డబ్బులు వచ్చాయని పేర్కొన్నారు. ఇది తెలిసిన అనేక మంది అకౌంట్లు చెక్ చేసుకునేందుకు ఏటీఎం కేంద్రాలకు పరుగులు తీశారు.వ్యక్తిగత వివరాలు..ఈ క్రమంలోనే నకిలీ వార్తలు, పుకార్లను ఆపడానికి ప్రభుత్వ స్థాయిలో పనిచేసే %ూ×దీ% ఫ్యాక్ట్ చెక్ బృందం ఈ పోస్టుకు సంబంధించిన వెబ్‌సైట్ నకిలీదని ప్రకటించింది. ఇలాంటి వాటి విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అటువంటి వెబ్‌సైట్‌లను క్లిక్ చేయ్యొద్దని తెలిపింది. దీంతోపాటు మీ వ్యక్తిగత వివరాలు లేదా ఆర్థిక సమాచారాన్ని పంచుకోవద్దని కోరింది. మీ వివరాలను పంచుకుంటే సైబర్ మోసగాళ్లు దోచుకునే ఛాన్స్ ఉందని, ఈ క్రమంలో జాగ్రత్తగా ఉండాలని మరోసారి అధికారులు తెలిపారు.ఢిల్లీ సైబర్ క్రైమ్ డిపార్ట్‌మెంట్ ప్రకారం ఏదైనా ప్రభుత్వ వెబ్‌సైట్ నిజమైనదా, కాదా? అని తెలుసుకోవడానికి కొన్ని ముఖ్యమైన విషయాలను గుర్తుంచుకోవాలి. ఏదైనా వెబ్‌సైట్ ప్రభుత్వ ఉద్యోగాలు, పథకాలు లేదా సబ్సిడీలను అందిస్తున్నట్లు చెబితే, ముందుగా దాని ప్రామాణికతను లేదా ఆధారాలను పూర్తిగా తనిఖీ చేయాలని అధికారులు చెబుతున్నారు.



## వలసదారులకు రియాలిటీ షోతో అమెరికా పౌరసత్వం


**అమెరికా:** అమెరికాలో వలసదారులకు పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియను సరికొత్త మార్గంలో చేపట్టాలనే ఆలోచన ఒకటి ప్రస్తుతం తెరపైకి వచ్చింది. అదేంటంటే, ఒక రియాలిటీ షో ద్వారా వలసదారులు అమెరికా పౌరసత్వం కోసం పోటీపడటం. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు వస్తున్న వార్తలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో వలస విధానాలు కఠినతరం అయిన నేపథ్యంలో ఇలాంటి వినూత్న ఆలోచన రావడం గమనార్హం. ఈ ప్రతిపాదన ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, దీనిపై ఇంకా ఎటువంటి తుది నిర్ణయం తీసుకోలేదని వర్గాలు తెలిపాయి. అయితే, "ప్రస్తుతం ఉన్న విధివిధానాలను దాటి వినూత్నంగా ఆలోచిస్తున్నాం" అని పేర్కొనడం ఈ వార్తలకు బలం చేకూర్చింది.

- ఏమిటి ఈ ప్రతిపాదన?వస్తున్న వార్తల ప్రకారం , "ది అమెరికన్" అనే పేరుతో ప్రసారం కావొచ్చని భావిస్తున్న ఈ రియాలిటీ షోలో, వలసదారులు అమెరికా పట్ల తమ దేశభక్తిని, అమెరికన్ విలువలను చాటుకునేలా వివిధ పోటీలలో పాల్గొనాల్సి ఉంటుంది. ఇందులో గోల్డ్ రష్, కార్ అసెంబ్లీ వంటి అమెరికా సంస్కృతి, చరిత్రతో ముడిపడి ఉన్న టాస్కులు ఉండే అవకాశం ఉంది. ఎల్లిస్ ఐలాండ్‌లో ఈ షో ప్రారంభమై, ప్రతి ఎపిసోడ్‌లో



ఒకరిని ఎలిమినేట్ చేసే పద్ధతి ఉండొచ్చని సమాచారం. ఈ పోటీలో విజయం సాధించిన వారికి అమెరికా పౌరసత్వం ప్రధాన బహుమతిగా లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, ఈ షో "వలసదారుల కోసం నిర్వహించే హంగర్ గేమ్ కాదు" అని అధికారులు స్పష్టం చేశారు. ఇది పౌరసత్వ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఒక అవకాశం మాత్రమేనని, పోటీలో పాల్గొనడం వల్ల ఎవరి వలస స్థితికి ఎటువంటి హాని జరగదని పేర్కొన్నారు.ఈ రియాలిటీ షో వార్తలు ఇలా వస్తుండగానే, ట్రంప్ ప్రభుత్వం కొన్ని వర్గాల వలసదారులకు మంజూరు చేసిన తాత్కాలిక రక్షణ హోదా రద్దు చేయాలని నిర్ణయించడం గమనార్హం. యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు లేదా ఇతర అసాధారణ పరిస్థితుల కారణంగా స్వదేశానికి సురక్షితంగా తిరిగి వెళ్లలేని వారికి టీపీఎస్ మంజూరు చేస్తారు. ఈ నిర్ణయం వేలాది మంది వలసదారులను ప్రభావితం చేయనుంది. ఇలాంటి సమయంలో పౌరసత్వం కోసం రియాలిటీ షో ప్రతిపాదన రావడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ప్రతిపాదన అత్యంత ప్రజాదరణ పొందిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'స్క్విడ్ గేమ్'ను గుర్తుకుతెస్తోంది. ఆ సిరీస్‌లో ఆర్థిక సమస్యలతో సతమతమయ్యే వ్యక్తులు భారీ ప్రైజ్‌మనీ కోసం ప్రాణాంతక ఆటలలో పోటీపడతారు. అయితే, ప్రతిపాదిత అమెరికా రియాలిటీ షోలో పౌరసత్వం కోసం పోటీ ఉంటుంది తప్ప, ప్రాణాలకు ఎటువంటి ముప్పు ఉండదని అధికారులు పేర్కొన్నారు. అయినప్పటికీ, పౌరసత్వం వంటి కీలకమైన అంశాన్ని రియాలిటీ షో ఫార్మాట్‌లో నిర్వహించడం నైతికమా కాదా అనే దానిపై చర్చ జరుగుతోంది.ప్రస్తుతానికి ఈ ప్రతిపాదన పరిశీలన దశలోనే ఉంది. ఇది కార్యరూపం దాలుస్తుందా లేదా అనేది కాలమే నిర్ణయించాలి. అయితే, వలస విధానాలపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అమెరికా పౌరసత్వం కోసం రియాలిటీ షో అనే ఆలోచన మాత్రం తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## బంగ్లాదేశ్‌లో విచిత్ర పరిస్థితి చికెన్ కంటే గుడ్డు రేటే ఎక్కువ



**బంగ్లాదేశ్:** సాధారణంగా కోడి మాంసం ధర గుడ్డు ధర కంటే ఎక్కువే ఉంటుంది. కానీ బంగ్లాదేశ్‌లో పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. అక్కడ గుడ్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కోడి మాంసం సామాన్యుడికి అందుబాటు ధరలో లభిస్తోంది. ఢాకాలోని ప్రధాన కూరగాయల మార్కెట్లైన రాంపురా, మాలిబాగ్, ఖిల్గావ్ తల్తలా, షేజున్‌బాగిచాలలో శుక్రవారం ఉదయం పరిస్థితి భిన్నంగా కనిపించింది.కేవలం ఒక వారంలో గుడ్ల ధర డజనుకు 10 టాకాలు పెరిగింది. అదే సమయంలో బ్రాయిలర్ చికెన్ ధర కిలోకు 10 నుంచి 20 టాకాలు తగ్గింది. కూరగాయల ధరలు మాత్రం ఇంకా ఎక్కువగానే ఉన్నాయి. కొన్ని కూరగాయలు మాత్రమే కొద్దిగా ఊరటనిచ్చాయి.సామాన్యుడికి భారమైన గుడ్డుఒకప్పుడు పేదవాడి ప్రోటీన్‌గా పిలిచే గుడ్డు ఇప్పుడు సాధారణ కొనుగోలుదారులకు అందుబాటులో లేకుండా పోతోంది. ప్రస్తుతం పెద్ద మార్కెట్లలో డజను గుడ్లు 140 టాకాలకు, చిన్న వీధుల్లోని దుకాణాల్లో 145 టాకాలకు అమ్ముడవుతున్నాయి. వారం క్రితం ఈ ధర 130-135 టాకాలుగా ఉండేది. మాలిబాగ్ మార్కెట్‌లోని గుడ్ల హోల్‌సేల్ వ్యాపారి అబుల్ హుస్సేన్ మాట్లాడుతూ.. రైతులు చాలా నెలలుగా నష్టాలను చవిచూశారని తెలిపారు. ఈసారి ధర కొద్దిగా పెరగడం వారికి అవసరమని ఆయన అన్నారు. చాలా ఫారమ్‌లు మూతపడ్డాయి. వర్షాకాలంలో సాధారణంగా గుడ్ల ధరలు పెరుగుతాయి. కానీ ఈసారి ధరలు చాలా కాలం పాటు తక్కువగానే ఉన్నాయి.'చౌక ప్రోటీన్'గా మారిన చికెన్‌గుడ్డు ధర పెరిగినప్పటికీ చికెన్ ధర తగ్గింది. బ్రాయిలర్ చికెన్ ఇప్పుడు కిలో 160 నుంచి 180 టాకాలకు అమ్ముడవుతోంది. ఇది గత వారంతో పోలిస్తే 10-20 టాకాలు తక్కువ. అంటే ఇప్పుడు భోజనంలో కోడి గుడ్డు కంటే చాలా మంది చికెన్ తినొచ్చు. కూరగాయల మార్కెట్ పరిస్థితి మాత్రం ఇంకా కష్టంగానే ఉంది. కొన్ని వేసవిలో పండే కూరగాయలు కిలో 40-60 టాకాలకు అమ్ముడవుతున్నాయి. పొట్లకాయ,బీరకాయ, దోసకాయ, వంకాయ, బీన్స్ కిలో 50-60 టాకాలకు అందుబాటులో ఉన్నాయి. వేసవి కూరగాయల సరఫరా పెరగడం వల్ల ధరలు కొద్దిగా తగ్గాయని ప్రజలు అంటున్నారు. కానీ వర్షం పడితే మళ్లీ ధరలు పెరుగుతాయి.

## మంత్రి పొంగులేటికి ఇచ్చిపడేసిన జీవన్ రెడ్డి

**హైదరాబాద్ :** గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ అంటేనే సీనియర్లు, జూనియర్ల మధ్య నిత్యం ఆధిపత్య పోరు, అంతర్గత విభేదాలకు కేంద్ర బిందువు. ఈ తరహా పరిణామాలు కొన్నిసార్లు పార్టీకి పెద్దగా నష్టం చేయకపోయినా, కీలక నేతలకు మాత్రం ఊహించని ఇబ్బంది లను సృష్టిస్తుంటాయి. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో అలాంటి ఘటనే ఒకటి చోటు చేసుకుంది. జగిత్యాల వేదికగా జరిగిన ఒక సంఘటన కాంగ్రెస్ పార్టీలోని అసమ్మతి స్వరాలను మరోసారి హైలైట్ చేసింది.శుక్రవారం జగిత్యాలకు వచ్చిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతులతో మాట్లాడేందుకు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి తన అసంతృప్తిని బాహాటంగా ప్రదర్శించారు. కొంతకాలంగా పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత లభించడం లేదన్న భావనతో జీవన్ రెడ్డి ఉన్నారని అందరికీ తెలిసిందే. ఆయన తన అసంతృప్తిని ఎప్పటికప్పుడు పరోక్షంగానో, ప్రత్యక్షంగానో వెలిబుచ్చుతూనే ఉన్నారు. తాజాగా పొంగులేటి పర్యటన సందర్భంగా ఇది పరాకాష్టకు చేరింది.జగిత్యాలకు చేరుకున్న పొంగులేటి, సీనియర్ నాయకుడైన



జీవన్ రెడ్డిని ఆత్మీయంగా ఆలింగనం చేసుకునేందుకు ముందుకు వెళ్లారు. అయితే, పొంగులేటి కౌగిలించుకునే ప్రయత్నం చేయగా, జీవన్ రెడ్డి వెనక్కి తగ్గి నమస్కారం పెట్టారు. ఈ ఊహించని పరిణామంతో పొంగులేటి ఒక్కసారిగా షాక్ అయ్యారు. పక్కనే ఉన్న యువ నాయకుల వైపు చూస్తూ, 'ఇదేం పద్ధతి బాసూ' అన్నట్టుగా సైగలు చేశారు.ఈ క్రమంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ, "మాకు ఒక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేస్తే చాలు" అని అన్నారు. దీనికి స్పందనగా పొంగులేటి నమస్కారం పెట్టి మౌనంగా ఉండిపోయారు. అక్కడితో ఆగకుండా జీవన్ రెడ్డి.. పొంగులేటిని మరింత ఉడికిస్తూ "అంతే కదా బాబూ" అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యకు పొంగులేటి నవ్వలేక నవ్వుతూ మరోమారు నమస్కారం పెట్టి అక్కడ నుంచి వెళ్లిపోయారు. పొంగులేటి వెళ్లిపోయిన తర్వాత, జీవన్ రెడ్డి అక్కడ ఉన్నవారితో మాట్లాడుతూ, "ఇక మీరు చూసుకోండి.. మా పని అయిపోయింది. ఇక రాజ్యం ఏలండి" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ మొత్తం ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జీవన్ రెడ్డి ప్రదర్శించిన ఈ నిరసన వైఖరి కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఏ స్థాయిలో ఉన్నాయో మరోసారి స్పష్టం చేసిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సీనియారిటీకి, కొత్త నాయకత్వానికి మధ్య సమన్వయం లోపించడం పార్టీకి దీర్ఘకాలంలో నష్టం కలిగించవచ్చని అభిప్రా యపడుతున్నారు. ఈ సంఘటన కాంగ్రెస్ నాయకత్వానికి ఒక హెచ్చరిక అని, ఇలాంటి అంతర్గత విభేదాలను పరిష్కరించుకోవాల్సిన ఆవశ్యకతను ఇది తెలియజేస్తుందని అంటున్నారు.

## పాలస్తీనియన్ల కోసం అమెరికా భారీ ప్రణాళిక..



**అమెరికా:** అమెరికా 10 లక్షల మంది పాలస్తీనియన్లను లిబియాకు తరలించే ప్రణాళికపై పనిచేస్తోంది. గాజా స్ట్రిప్ నుంచి 10 లక్షల మంది పాలస్తీనియన్లను శాశ్వతంగా లిబి యాకు తరలించేందుకు ట్రంప్ ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందిస్తోంది. ఈ విషయం మీద ఒక మాజీ అమెరికా అధికారి మాట్లాడుతూ, పాలస్తీనియన్లను లిబియాకు తరలించడంపై తీవ్రంగా ఆలోచిస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై అమెరికా, లిబియా ప్రభుత్వాల మధ్య ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి.ఎన్‌బిసి నివేదిక ప్రకారం.. పాలస్తీనియన్లను పునరావాసం కల్పించి నందుకు బదులుగా అమెరికా ప్రభుత్వం లిబియాకు బిలియన్ డాలర్ల నిధులను విడుదల చేస్తుంది. ఈ నిధులను పదేళ్ల క్రితం స్తంభింపజేశారు. అయితే ఇంకా ఎటువంటి తుది ఒప్పందం కుదరలేదని, ఈ నిర్ణయం గురించి ఇజ్రాయెల్‌కు సమాచారం అందించామని నివేదిక పేర్కొంది. అయితే, ఈ నివేదికలు అవాస్తవమని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి ఎన్‌బిసి న్యూస్‌కు తెలిపారు.ప్రణాళికను ఖండించిన అమెరికాఅలాంటి ప్రణాళికపై ఎటువంటి చర్చలు జరగలేదని, దీనికి ఎలాంటి అర్థం లేదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. 2011లో నాటో మద్దతుతో జరిగిన తిరుగుబాటులో కల్నల్ గడ్డాఫీ అధికారం నుంచి తొలగించబడి, హత్యకు గురైన తర్వాత లిబియా అల్లకల్లోలంలో మునిగిపోయింది. దేశం తూర్పు, పశ్చిమ ప్రాంతాలుగా చీలిపోయి, ప్రత్యర్థులకు దుష్ట మిలీషియాల మద్దతు లభించింది.మరోవైపు ఇజ్రాయెల్ యెమెన్‌లోని రెండు ఓడరేవులపై కూడా దాడి చేసింది. హూతీ ఉగ్రవాద సంస్థ ఆయుధాలను తరలించడానికి వాటిని ఉపయోగిస్తోందని ఇజ్రాయెల్ ఆరోపించింది. స్థానిక ఆరోగ్య అధికారులు మాట్లాడుతూ.. ఈ దాడుల్లో కనీసం ఒక వ్యక్తి మరణించాడని మరో తొమ్మిది మంది గాయపడ్డారని తెలిపారు.130 మంది మృతిగాజా స్ట్రిప్‌లో అనేక రోజుల పాటు జరిగిన దాడుల తర్వాత ఈ పరి గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం.. ఆ దాడుల్లో 130 మందికి పైగా మరణించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రాంతంలో పర్యటన ముగించుకున్న తర్వాత ఇది జరిగింది. ట్రంప్ పర్యటనలో మూడు గల్ఫ్ దేశాల్లో ఆగారు. కానీ ఇజ్రాయెల్‌కు వెళ్లలేదు.

## మోడీ వ్యతిరేకులకు నచ్చని ర్యాంక్ పత్రికా స్వేచ్ఛలో ఏడాదిలో పైకి

**హైదరాబాద్ :** అవును.. ఇప్పుడు ప్రతిదీ రాజకీయమే. రాజకీయ వైరం ఉన్నప్పటికి మంచిని మంచిగా.. చెడును చెడుగా చూపించేవాళ్లు. ఈ విషయంలో పత్రికలు కాస్త మెరుగైన వ్యవహారశైలిని ప్రదర్శించేవి. కానీ.. కొన్నేళ్లుగా ఆ పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. దేశ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉండే మీడియా.. తామరాకు మీద నీటి బొట్టులా వ్యవహరించేది. ఇలా అందరూ కాకున్నా.. మెజార్టీ ఇలాంటి తీరును ప్రదర్శించేది. కొన్నేళ్లుగా పాత్రికేయం కూడా రాజకీయంగా ఒక భాగంగా మారిపోవటం.. వారి రాజకీయ ప్రయోజనాలు తమ ప్రయోజనాలుగా భావించే కొత్త కల్చర్ వచ్చింది. దీంతో.. పరిస్థితులు మారాయి.మంచి జరిగినా.. అందులో ఏదో ఒక నెగిటివ్ అంశాన్ని ఎత్తి చూపే ధోరణి ఎక్కువైంది. ఇదంతా ఎందుకంటే ప్రపంచ పత్రికా స్వేచ్ఛకు సంబంధించి భారత దేశం గత ఏడాది కంటే తన స్థానాన్ని మెరుగుపర్చుకుంది. ఇలాంటి అంశాల విషయంలో మోడీ రాజకీయ విధానానికి వ్యతిరేకంగా వ్యవహరించే మీడియా సంస్థలకు అస్సలు నచ్చనిదిగా మారుతుంది. మొత్తం 180 దేశాలకు సంబంధించి చేపట్టిన సర్వేలో భారత్ 151వ స్థానంలో నిలిచింది. రిపోర్టర్స్ విదౌట్ బోర్డర్స్ సంస్థ ఈ నివేదికను సిద్ధం చేసింది. గత ఏడాది భారత్ కు 159వ స్థానం దక్కితే.. ఈ ఏడాది ఎనిమిది స్థానాల్ని మెరుగుపర్చుకుంది.ప్రపంచ వ్యాప్తంగా 5 వేల మందికి పైగా వ్యక్తుల నుంచి సేకరించిన సమాచారంతో ఈ ర్యాంకుల్ని ఖరారు



చేశారు. సర్వేలో పాల్గొన్న వారిలో విధాన నిర్ణేతలు.. పాత్రికేయులు.. విభిన్న సైద్ధాంతిక భావజాలంతో పాటు.. వివిధ వర్గాలకు చెందిన వారు ఉన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో ఫిన్లాండ్.. ఎస్తోనియా.. నెదర్లాండ్స్.. తొలి మూడు స్థానాల్లో నిలవగా.. అమెరికా గత ఏడాది కంటే రెండు స్థానాలు కిందకు వెళ్లి 57వ ర్యాంకులో నిలిచింది. కెనడా 10వ ర్యాంకులో నిలిస్తే.. ఆస్ట్రేలియా 29 ర్యాంకులో నిలిచింది.

భారత్ లో సుమారు 900 ప్రైవేటు టీవీ చానళ్లు ఉండగా.. వాటిలో సగం న్యూస్ చానళ్లుగా పేర్కొంది. 20కు పైగా భాషల్లో 1.40 లక్షల ప్రచురణలు వెలువడుతన్నాయని.. వీటిల్లో 20 వేల దినపత్రికలకు నిత్యం 39 కోట్లకు పైగా సర్క్యేలేషన్ ఉన్నట్లు తెలిపింది. లాభాల్ని ఆశించని ఉంది.

# మృణాల్ ఠాకూర్‌తో త్వరలో పెళ్లి స్పష్టత ఇచ్చిన సుమంత్



కథానాయకుడు సుమంత్, కథానాయిక మృణాల్ ఠాకూర్ డేటింగ్ లో ఉన్నారని, వీరిద్దరూ త్వరలోనే వివాహం చేసుకోబోతున్నారంటూ కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో వార్త వైరల వుతోంది. వారిద్దరి ఫొటో చూసినవారు కూడా అదే నిజమని నమ్మారు. దీనిపై నెటిజన్లు చర్చ పెట్టారు. దీనిపై మౌనంగా ఉన్న సుమంత్ ఎట్టకేలకు దీనిపై స్పష్టత ఇచ్చారు. ఎన్టీవీకిచ్చిన ఇంట ర్వ్యూలో ఆయన మాట్లాడారు. మృణాల్ ఠాకూర్ తో తనకెటువంటి వ్యక్తిగత సంబంధం లేదని, సీతారామం సినిమాలో ఇద్దరం కలిసిచేశామని, ఆ సమయంలో ఇద్దరం తీసుకున్న ఫొటో అది అని చెప్పారు.తన జీవితం సెట్ అయి ంది..సీతారామం షూటింగ్ సమయంలో తీసిన ఫొటోను ఇప్పుడు వైరల్ చేస్తూ వారిద్దరూ ప్రేమలో ఉన్నారంటున్నారని, ప్రమోషన్స్ లో భాగంగా ఆ ఫొటో తీశారని, వాస్తవానికి ఆ సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాత తాను ఇంతవరకు మృణాల్ తో కనీసం టచ్ లో కూడా లేనని, ఇంతవరకు మాట్లాడలేదన్నారు. అటువంటప్పుడు ఇటువంటి వార్తలన్నీ ఎలా పుట్టుకొస్తాయన్నారు. తన జీవితంలో వివాహానికి తావులేదని, ఆ ఆలోచన కూడా తనకు లేదన్నారు. సినిమాలు చూడటం, జిమ్ కు వెళ్లడం, స్పోర్ట్స్ ఆడటంతో తన జీవితం సరిపోతోందన్నారు.ప్రస్తుతం అనగనగా అనే కొత్త సినిమా ప్రమోషన్స్ లో సుమంత్ బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం ఎన్టీవీ కిచ్చిన ఇంటర్వ్యూను పరిశీలిస్తే జీవితాంతం ఒంటరిగా ఉండాలనే నిర్ణయాన్ని సుమంత్ తీసుకున్నట్లు అర్థమవుతోంది. కీర్తిరెడ్డిని ప్రేమించి పెళ్లి చేసుకున్న తర్వాత వ్యక్తిగత కారణాలతో ఇద్దరూ విడిపోయారు. ఆ తర్వాత సుమంత్ ఇంతవరకు పెళ్లి ఆలోచన చేయలేదు. నాగార్జున బలవంతం చేస్తున్నప్పటికీ సుమంత్ మాత్రం ససేమిరా అంటున్నాడు. అఖిల్ వివాహం కూడా అయిపోయిన తర్వాత సుమంత్ కు పెళ్లిచేయాలనే యోచనలో నాగ్ ఉన్నాడు. అయితే సుమంత్ చెప్పిన మాటల ప్రకారం అతను జీవితంలోనే పెళ్లికి దూరం అంటున్నట్లుగా ఉన్నాయి.

మరి అక్కినేని కుటుంబ సభ్యులు ఏం చేస్తారో చూడాలి. నాగచైతన్యకు శోభితతో వివాహం జరిగింది. ఆ తర్వాత అఖిల్ కు జైనబ్ రవ్జీతో నిశ్చితార్థం జరిగింది. సుమంత్ సోదరి కి కూడా వివాహం చేయాలని నాగార్జున ప్రయత్నిస్తున్నారు.

## గర్ల్ ఫ్రెండ్ తో కలిసి మరోసారి అడ్డంగా బుక్కైన స్టార్ హీరో




కోలీవుడ్‌లో తనదైన శైలిలో నటిస్తూ ప్రేక్షకుల మన్ననలు పొందిన హీరో జయం రవి. అయితే ఇటీవలే తన పేరును రవి మోహన్ గా పిలవాలంటూ లేఖ కూడా రిలీజ్ చేశారు. తని ఒరువన్, బోగన్, అదంగ మారు, పోన్మగళ్ వందాల్, పొన్నియన్ సెల్వన్ హిట్ చిత్రాలతో నటుడిగా తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న ఈ హీరో.. ప్రస్తుతం తన సినిమాలకన్నా వ్యక్తిగత జీవితంతోనే ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు.ముఖ్యంగా తెలుగులో తని ఒరువన్ సినిమాను రామ్ చరణ్ ధృవ పేరుతో చేయడంతో ఆయనకు తెలుగులోను మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. తెలుగులో మాస్-క్లాస్ ప్రేక్షకులకు ఆయన పాత్రలు బాగా కనెక్ట్ అయ్యాయి. అయితే తన భార్య ఆర్తితో విడాకులు తీసుకుంటున్నట్టు అధికారికంగా ప్రకటించిన నాటి నుంచి ఆయనపై విమర్శలు వస్తున్నాయి. వారిద్దరికీ ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ ఈ దంపతులు విడిపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.కానీ గత కొంతకాలంగా రవి మోహన్.. సింగర్ కేనిషాతో రిలేషన్ లో ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. తాజాగా డైరెక్టర్ గణేష్ కుమార్తె పెళ్లికి ఇద్దరూ కలిసి హాజరవ్వడం, సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ కావడంతో వీరి రిలేషన్‌పై మరింత స్పష్టత వచ్చిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. మరి ఈ విషయంపై వారిద్దరిలో ఎవరో ఒకరు ఓపెన్ అయ్యి అసలు విషయం రివీల్ చేసే వరకు వీరి రిలేషన్ పై ఓ క్లారిటీ రాదని అంటున్నారు.

## అప్పుడు లేవని నోరు ఇప్పుడు లేస్తుందే భారత్ పాక్ సీజ్ ఫైర్‌పై సల్మాన్ పోస్ట్..



భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఇంకా కొనసాగుతున్నాయి. పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గామ్‌పై దాడి చేయడం, ఆ తర్వాత భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ ప్రారంభించడంతో రెండు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు ఎక్కు వయ్యాయి. అయితే శనివారం (మే11) సాయంత్రం అనూహ్యంగా భారత్, పాక్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కాస్త తగ్గాయి. భారత్– పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై సోషల్ మీడియాలో భిన్న రకాల స్పందనలు వినిపిస్తున్నాయి. దీనిపై సినీ, క్రీడా ప్రముఖులు కూడా తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ఈ క్రమంలోనే సల్మాన్ కూడా భారత్ పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. ఇది క్షణాల్లోనే వైరల్ గా మారింది. దీనిని చూసిన నెటిజన్లలో కొందరు సల్మాన్ ను విపరీతంగా ట్రోల్ చేశారు. కాల్పుల విరమణపై స్పందించిన సల్మాన్ ఖాన్, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఏం చేస్తున్నాడంటూ నెటిజన్లు సల్లూ భాయ్ ను ఏకిపారేశారు.పహల్గామ్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దారుణమైన చర్యకు ప్రతిస్పందనగా, భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదులను ఏరిపారేసింది. భారత సైనికుల ధైర్యసాహసాలను చాలామంది ప్రశంసించారు. కానీ కొందరు మాత్రం మౌనంగా ఉండిపోయారు. వారిలో సల్మాన్ ఖాన్ కూడా ప్రముఖుడు. అతను ఆపరేషన్ సిందూర్ గురించి ఎలాంటి పోస్టులు చేయలేదు. కానీ ఇప్పులు సీజ్ ఫైర్ పై స్పందించిన సల్మాన్ ఖాన్ తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో.. 'కాల్పుల విరమణ దేవుడికి ధన్యవాదాలు' అని పోస్ట్ చేశాడు. ఇది చూసిన వెంటనే నెటిజన్లు సల్మాన్ పై మండిపడ్డారు. 'మరి ఆపరేషన్ సింధూర్ గురించి నువ్వు ఎందుకు మాట్లాడలేదు?' అంటూ హీరోను ట్రోల్ చేశారు.

# ఇదేం నడుము రా బాబు..మొహమాటం లేకుండా చూపించేస్తున్న అనసూయ




యాంకర్ అనసూయ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనసూయ తర్వాత యాంకర్‌గా అవతారం ఎత్తింది. ముఖ్యంగా జబర్ధస్త్ షో ద్వారా ఫుల్ పాపులారిటీని సంపాదించుకున్న అనసూయ ..తద్వారా పలు సినిమాల్లో కూడా ఛాన్సలు కొట్టేసింది. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. ముఖ్యంగా రంగస్థలం సినిమాలో రంగమ్మత్తగా అనసూయ నటనకు మంచి గుర్తింపు లభించింది.అందం, నటనతో అనసూయ చాలా మంది అభిమానులను సంపాదించుకుంది. సోషల్ మీడియాలో చెక్కు చెదరని అభిమాన గణం ఆమె సొంతం. అనసూయకు సోషల్ మీడియాలో మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు. ఈ హాట్ బ్యూటీ 40 ఏళ్ల వయస్సులో కూడా యంగ్ స్టార్స్‌కు గట్టి పోటినిస్తోంది. ఫిజిక్ మెయిన్‌టైన్ చేసే విషయంలో ఆమె చూపించే శ్రద్ధకు ఎవరైనా ఫిదా అవాల్సిందే. చీరకట్టిన, మోడ్రన్ డ్రెస్ వేసిన తన చూపులతోనే గుచ్చేసే అనసూయ.. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫొటోస్ షేర్ చేసి కుర్రాళ్ళ మతి పోగొట్టింది. అనసూయ తన లేటెస్ట్ ఫొటోలోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.మోడ్రన్ దుస్తుల్లో ఉన్న ఫొటో షూట్‌ను అనసూయ షేర్ చేసింది. ఈ ఫొటోల్లో గతంలో ఎప్పుడూ లేనంత అందంగా అనసూయ కనిపించింది. టెంప్టింగ్ అందాల షోతో కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టించింది. సోకులన్నీ ప్రదర్శించేస్తూ.. రెచ్చిపోతుంది. భామ హాట్ షోకు అభిమానులు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా నాభి అందాలు చూపిస్తూ దిగిన ఫొటోలు అయితే హైలెట్‌గా నిలిచాయనే చెప్పాలి. అనసూయ తనదైనశైలిలో అందాలు ఆరబోసింది. వయ్యారాలన్నీ ఒలకబోస్తూ అనసూయ కుర్రాళ్లకు కనువిందు చేసింది.రోజు రోజుకు అందాల డోస్ రెట్టింపు చేస్తూ హీరోయిన్స్‌కే అసూయ పుట్టేలా అందాలన్నీ ప్రదర్శిస్తోంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా పంచుకున్న అనసూయ ఫొటోలపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. నా కళ్లకు ఇంకా చిన్నపిల్లలాగే కనిపిస్తున్నావు డార్లింగ్ అంటూ కొందరు కామెంట్ చేస్తుంటే ...అనసూయలో ఏదో తెలియని కిక్కు ఉందబ్బా అంటూ మరికొందరు స్పందిస్తున్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన హీరోయిన్ తండ్రి ఎవరో తెలుసా..? దారుణంగా ఉగ్రవాదుల చేతిలో హతం



దేశం రక్షణ కోసం సైనికులు చాలామంది ప్రాణాలు ఆర్పించారు, ఆర్పిస్తున్నారు కూడా. ముఖ్యంగా ఆర్మీ సైనికులు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేయడానికి ఏమాత్రం వెనుకాడటం లేదు. తాజాగా ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇరు దేశాల మధ్య రెండు రోజుల పాటు చిన్నపాటి యుద్ధం కూడా సాగింది. ఈ యుద్ధంలో కొందరు సైనికులు మరణించారు. ఇలా దేశం కోసం చాలామంది మరణించారు. అయితే సినీ ఇండస్ట్రీకి చెందిన చాలామంది కుటుంబీకులు ఆర్మీల్లో పని చేస్తున్నారు. ప్రియాంక తల్లిదండ్రులు ఇద్దరూ భారత సైన్యంలో వైద్యులుగా పనిచేశారు. అనుష్క శర్మ తండ్రి కల్నల్ అజయ్ కుమార్ శర్మ, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్షయ్ కుమార్ తండ్రి హరి ఓం భాటియా ఆర్మీ అధికారిగా పని చేశారు.హీరోయిన్ లారా దత్తా తండ్రి వింగ్ కమాండర్ ఎల్.కె. దత్తా భారత వైమానిక దళంలో పనిచేశారు. సుష్మితా సేన్ తండ్రి వింగ్ కమాండర్ షుబీర్ సేన్ భారత వైమానిక దళంలో పనిచేశారు. ప్రీతి జింటా తండ్రి దుర్గానంద్ జింటా ఆర్మీ అధికారి.రకుల్ ప్రీత్ సింగ్ తండ్రి రాజేందర్ సింగ్ ఆర్మీ అధికారిగా పని చేశారు.గుల్ పనాగ్ తండ్రి లెఫ్టినెంట్ జనరల్ హర్చరణ్‌జిత్ సింగ్ పనాగ్, నేహా ధూపియా తండ్రి కమాండర్ ప్రదీప్ సింగ్ ధూపియా భారత నావికా దళంలో పనిచేశారు. అర్జున్ రాంపాల్ తాత బ్రిగేడియర్ గుర్దయాల్ సింగ్ ఆర్మీ అధికారిగా కొనసాగారు. అయితే ఓ బాలీవుడ్ హీరోయిన్ తండ్రి ఆర్మీలో పని చేస్తూ వీర మరణం పొందారు. ఆ హీరోయిన్ మరెవరో కాదు..నిమ్రత్ కౌర్. బాలీవుడ్ నటి నిమ్రత్ కౌర్ తండ్రి, మేజర్ భూపేందర్ సింగ్, భారత సైన్యంలో ఒక ధైర్యవంతుడైన అధికారి. ఆయన దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన విధానం నిజంగా హృదయ విదారకమైనది , స్ఫూర్తిదాయకమైనది.కాశ్మీర్‌లోని వెరినాగ్‌లో మేజర్ భూపేందర్ సింగ్ అక్కడ ఆర్మీ బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్‌లో ఇంజనీర్‌గా విధులు నిర్వర్తించేవారు. జనవరి 17, 1994న, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులు మేజర్ భూపేందర్ సింగ్‌ను ఆయన కార్యాలయం నుండి కిడ్నాప్ చేశారు. ఏడు రోజుల పాటు నిర్బంధించిన తర్వాత, వారు ఆయన్ని దారుణంగా హత్య చేశారు. ఉగ్రవాదులు కొందరు ఖైదీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు, కానీ దేశభక్తుడైన మేజర్ భూపేందర్ సింగ్ వారి డిమాండ్లకు తలొగ్గలేదు. తన కర్తవ్యానికి కట్టుబడి ఉంటూ, ఆయన తన ప్రాణాలను అర్పించారు. అప్పుడు ఆయన వయస్సు కేవలం 44 సంవత్సరాలు.నిమ్రత్ కౌర్ తన తండ్రి మరణ వార్త విని తీవ్రంగా కుంగిపోయారు. ఆమె తన తండ్రి భౌతికకాయాన్ని మొదటిసారి ఢిల్లీలో చూశారు. ఆ తర్వాత వారి కుటుంబం నోయిడాకు మారింది. మేజర్ భూపేందర్ సింగ్ యొక్క ధైర్యానికి ,దేశానికి చేసిన సేవకు గుర్తింపుగా, ఆయనకు మరణానంతరం అత్యున్నత గ్యాలంటరీ అవార్డులలో ఒకటైన శౌర్య చక్ర లభించింది. నిమ్రత్ కౌర్ తన తండ్రిని తలుచుకుంటూ తరచుగా గర్వంగా ఫీల్ అవుతారు. ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, తన తండ్రి మరణం తన జీవితాన్ని శాశ్వతంగా మార్చిందని, అయితే హింస ఎప్పటికీ పరిష్కారం కాదని తాను నమ్ముతానని చెప్పారు. నిమ్రత్ కౌర్ ఒక గొప్ప నటిగానే స్ఫూర్తినిస్తున్నారు.

## హెూంబలే 'మహావతార్ నరసింహ'.. రిలీజ్ డేట్ వచ్చేసింది



కేజీఎఫ్, సలార్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు అందించిన నిర్మాణ సంస్థ హెూంబలే ఫిల్మ్స్ కాస్త రూట్ మార్చి నిర్మించిన చిత్రం మహావతార్ నరసింహ అయితే ఇది పూర్తిగా యానిమేషన్ చిత్రం కావడం గమనార్హం.


ఇప్పటివరకు క్లాస్, మాస్ అంటూ భారీ బడ్జెట్ సినిమాలతో సౌత్ ఇండస్ట్రీని షేక్ చేస్తున్న హెూంబలే ఫిలింస్ ఇప్పుడు మన సనాతన హిందూ పురాణ గాథలను రూపంలో ప్రేక్షకుల ముం దుకు తీసుకు వచ్చేందుకు సిద్ధమైంది.ఈక్రమంలో మొదటి చాప్టర్‌గా విష్ణు ఉగ్రావతారం నరసింహస్వామి గాథను 'మహావతార్ నరసింహ'గా తెరకెక్కించారు. ఆరు నెలల క్రితం ఈ మూవీ మోషన్ పోస్టర్ వీడియోని రిలీజ్ చేయగా మంచి బజ్ క్రియేట్ చేసింది. ఆడియన్స్‌లో అంచనాలు సైతం క్రియేట్ చేశారు.అయితే తాజాగా ఈమూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ తాజాగా మరో వీడియో రిలీజ్ చేశారు. జూలై25 ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో మహావతార్ నరసింహ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన గ్లిమ్స్‌ను చూస్తే గూస్‌బమ్స్ వచ్చేలా తీర్చిదిద్దినట్లు అర్థమవుతోంది.

## విజయ్ మిల్టన్ దర్శకత్వంలో రాజ్‌తరుణ్



రాజ్‌తరుణ్ తమిళ పరిశ్రమలో కూడా అడుగుపెడుతున్నాడు. ఆదివారం రాజ్‌తరుణ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన నూతన చిత్రం విశేషాలను ప్రకటిం చారు. రాజ్ తరుణ్ కథానాయకుడిగా తమిళ, తెలుగు, భాషల్లో ద్విభాషా చిత్రంగా ఏకకాలంలో ఈ చిత్రం రూపొందనుంది. తమిళంలో టాప్ హీరోలు విజయ్, అజిత్ వంటి హీరోలు నటించిన చిత్రాలతో పాటు సుమారుగా నలభై మూడుకి పైగా సుప్రసిద్ధ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేయడంతో పాటు విక్రమ్, విజయ్ ఆంటోని, శివరాజ్‌కుమార్‌లు నటించిన చిత్రాలతో పాటు గోలీసోడా, గోలీసోడా2, గోలీసోడా రైజింగ్, భైరాగి, కడుగు వంటి చిత్రాలతో దర్శకుడిగా కూడా తన ప్రతిభను నిరూపించుకున్న పాపులర్ సినిమాటోగ్రఫర్, దర్శకుడు విజయ్ మిల్టన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.రాజ్ తరుణ్‌ను కోలీవుడ్‌కు హీరోగా పరిచయం చేస్తున్నాడు. గోలీసోడా ఫ్రాంఛైజీలో భాగంగా రాజ్‌తరుణ్‌తో ఈ చిత్రాన్ని ఆయన తెరకెక్కించబోతున్నాడు. రఫ్‌నోట్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమా నిర్మాణం కానుంది. ఈ చిత్రంలో రాజ్ తరుణ్ పూర్తిగా కొత్త అవతార్‌లో ఆడియన్స్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చే విధంగా పూర్తి వైవిధ్యమపాత్రలో కనిపిస్తాడని, న్యూ షేడ్ యాక్షన్ ప్యాక్‌డ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం ఓ విభిన్నమైన కథతో, స్ట్రాంగ్ స్క్రీన్‌ప్లేతో ఉంటుందని, ఈ చిత్రంలో కోలీవుడ్‌లోకి రాజ్ తరుణ్ ఎంట్రీ ఎంతో గ్రాండ్‌గా, పవర్‌ఫుల్‌గా ఉంటుందని చెబుతున్నారు మేకర్స్.

# లండన్‌లో రామ్‌చరణ్ మైనపు విగ్రహావిష్కరణ




లండన్‌లోని పేరొందిన మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ (%ఝఎ ఎఫ్ఝుతీఝఅ%) మైనపు విగ్రహం కొలువుదీరింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో రామ్ చరణ్‌తో పాటు భార్య ఉపాసన, తల్లిదండ్రులు చిరంజీవి – సురేఖ, కుమార్తె క్లీంకార పాల్గొన్నారు. ఈ చరణ్ మైనపు విగ్రహంలో ఆయనతో పాటు తన పెంపుడు కుక్క రైమ్ కూడా ఉండటం విశేషం. ఇలా పెంపుడు జంతువుతో కలిసి ఉన్న మైనపు విగ్రహం కలిగిన రెండో సెలబ్రిటీ రామ్ చరణ్ కావడం విశేషం. తొలి స్థానం రాణి ఎలిజబెత్ దక్కించుకుంది.

ఈ వేడుకలో చరణ్ తన పెంపుడు కుక్క రైమ్‌తో కలిసి తమ మైనపు విగ్రహంతో ఫొటోలు దిగారు.

ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి.

త్వరలో ఈ ప్రతిమను సింగపూర్లోని మేడమ్ టుస్సాడ్స్‌కు తరలించనున్నారు. ఆ తర్వాత అది అక్కడే శాశ్వతంగా కొలువుదీరనుంది.